అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
శనివారం 18 ఫిబ్రవరి 2023

## మంచిర్యాల వాసికి డాక్టరేట్

నవతెలంగాణ-మంచిర్యాల



జిల్లాకు చెందిన వీరేందర్‌కుమార్‌కు కాకతీయ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పురస్కారం దక్కింది. జిల్లాలోని భీమారం మండలం కాజిపల్లి గ్రామానికి చెందిన వీరేందర్ లైఫ్ టు లాంగ్వేజ్ అండ్ లాంగ్వేజ్ టు లైఫ్ రామచంద్రమౌళి ఇన్ ఇంగ్లీష్ అనే అంశంపై పరిశోధన చేసి గ్రంధాన్ని యూనివర్సిటీకి సమర్పించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రొఫెసర్ మల్లారెడ్డి డాక్టరేట్‌ను ప్రకటించారు. స్థానిక కార్మల్ స్కూల్లో ఉన్నత విద్య అభ్యసించిన వీరేందర్ కుమార్‌కు డాక్టరేట్ పురస్కారం రావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు.

## నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దు

నవతెలంగాణ-తాండూర్

రైతులు నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని బెల్లంపల్లి ఏడీఏ సురేఖ సూచించారు. శుక్రవారం మండలంలోని రేచిని రైతువేదికలో వరిలో మొగి, కాండం తొలుచు పురుగుల నివారణ, వేసవి దుక్కుల ఆవశ్యకత, నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించారు. మార్కెట్లో నకిలీ విత్తనాలు సరఫరా అవుతున్న నేపథ్యంలో రైతులు కొని మోసపోవద్దని సూచించారు. బీటీ త్రీ గ్లైపోసెట్ విత్తనాలు వాడకం వల్ల వాతావరణ సమతుల్యత దెబ్బతినడమే కాకుండా క్యాన్సర్ వంటి రోగాలు ప్రబలుతాయని తెలిపారు. ప్రభుత్వ ఆమోదించిన విత్తనాలను కొనుగోలు చేయాలని తెలిపారు. వరిలో దోమపోటు, కలుపు నివారణకు అవసరం మేరకు పురుగుమందులను పిచికారి చేస్తూ సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు రైతుబంధు క్యాలెండర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ధనలక్ష్మి, రేచిని క్లస్టర్ రైతులు పాల్గొన్నారు.

# కళ్లద్దాలు దరిచేరేదెప్పుడో..!

- కంటి వెలుగు ప్రారంభమై 25రోజులకు పైనే
- ఆశగా ఎదురుచూస్తున్న అనేక మంది లబ్ధిదారులు
- ఎప్పటిలోగా వస్తాయో అధికారుల్లో స్పష్టత లేని వైనం

**అంధత్వం లేని తెలంగాణయే లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమం ప్రారంభమై 25రోజులకు పైగా గడిచినా అవసరమైన లబ్ధిదారులకు కళ్లద్దాలు దరిచేరడం లేదు. కేవలం దగ్గరి చూపు మందకోడిగా ఉన్న వారికి మాత్రమే రీడింగ్ గ్లాసులు అప్పటికప్పుడు అందించి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. ప్రత్యేక కళ్లద్దాలు(ప్రిస్క్రైబ్‌డ్) మాత్రం దరిచేరడం లేదు. సదరు కంపెనీ నుంచి లబ్ధిదారులకు ఎప్పటిలోగా అందనున్నాయో కూడా జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులకు స్పష్టత లేకుండా పోవడం గమనార్హం. తొలి విడత కంటి వెలుగులోనూ అనేక మంది లబ్ధిదారులకు కంటి అద్దాలు పంపిణీ చేయలేదు. ఈ ఏడాది సైతం అదే పరిస్థితి పునరావృతమవుతుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు మాత్రం కచ్చితంగా ఇంటికే వస్తాయని చెబుతుండటంతో లబ్ధిదారుల్లో ఆశగా ఎదురుచూస్తున్నారు.**




నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

వివిధ కారణాలతో అనేక మంది కంటి సమస్యలతో బాధపడుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కంటి పరీక్షలు చేయించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా 18ఏండ్లకు పైబడి వయసు కలిగి అందరికీ ఈ పరీక్షలు చేయాలని సంకల్పించింది. ఇందుకు ప్రత్యేకంగా పీహెచ్‌సీల వారీగా క్యాంపులు నిర్వహించి ప్రత్యేక పరికరాలతో స్క్రీనింగ్ పరీక్షలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు 570కిపైగా శిబిరాలు నిర్వహించినట్లు అధికారులు చెబుతున్నారు. దగ్గరి చూపు మందకోడిగా ఉన్న వారికి అప్పటికప్పుడే రీడింగ్ కళ్లద్దాలను అందజేస్తున్నారు. కానీ ప్రిస్క్రైబ్‌డ్ కళ్లద్దాలు కలిగిన వారికి మాత్రం కంపెనీ నుంచి రాగానే అందజేస్తామని చెబుతున్నారు. కంటి అద్దాల తయారీ కోసం ప్రభుత్వం ఓ కంపెనీతో ఒప్పందం చేసుకున్నట్లు తెలిసింది. ప్రిస్క్రైబ్‌డ్ కళ్లద్దాలు అవసరమైన వారి వివరాలను తీసుకుంటున్న కంప్యూటర్ ఆపరేటర్లు అప్పటికప్పుడు వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత కంపెనీకి పంపిస్తున్నారు. అక్కడ్నుంచి సంబంధిత పీహెచ్‌సీగా చేరుకోగా.. ఇక్కడ్నుంచి ఆయా గ్రామాల ఏఎన్‌ఎంలకు అందజేస్తారు. వీరు అవసరమైన లబ్ధిదారులకు అందించేలా ప్రణాళిక రూపొందించారు. ఈ వివరాలు పంపించిన రెండు వారాల్లోగా రావాల్సి ఉన్నప్పటికీ దాదాపు నెల రోజులు కావస్తున్నా దరిచేరడం లేదు.

**తొలి విడతవి ఇప్పటికీ రాలేదు**

రాష్ట్ర ప్రభుత్వం తొలి విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని 2018 ఆగస్టులో ప్రారంభించింది. 2019 ఫిబ్రవరి వరకు నేత్ర పరీక్షలు నిర్వహించారు. అప్పట్లో 3,49,373మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వీరిలో 54,379మందికి రీడింగ్ గ్లాసులు అవసరమని గుర్తించగా..మరో 32,978మందికి ప్రిస్క్రైబ్‌డ్ కళ్లద్దాలు అవసరమని గుర్తించి వీరిలో 27,464మందికి పంపిణీ చేశారు. 36,472మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించినా ఏ ఒక్కరికీ చేయలేకపోయారు. తాజాగా నెల రోజుల క్రితం ప్రారంభమైన కంటి వెలుగులో భాగంగా ఇప్పటి వరకు 92,633మందికి పరీక్షలు చేయగా 13,560మందికి రీడింగ్ గ్లాసులు అవసరమని గుర్తించి అందించారు. మరో 13,560మందికి ప్రిస్క్రైబ్‌డ్ గ్లాసులు అవసరమని ప్రతిపాధించగా ఏ ఒక్కటీ రాలేదు. ఈ ఏడాది సైతం అదే పరిస్థితి పునరావృతమవుతుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం ఓ ప్రయివేటు కంపెనీతో ఒప్పందం చేసుకోవడంతో ఈ సారి తప్పనిసరిగా వస్తాయని లబ్ధిదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.నరేందర్ రాథోడ్‌ను వివరణ కోరగా.. రెండు రోజుల్లో ప్రిస్క్రైబ్‌డ్ కళ్లద్దాలు జిల్లాకు చేరుకుంటాయని తెలిపారు. అవసరమైన లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని వివరించారు.

## పదో తరగతి ప్రత్యేక తరగతుల పరిశీలన



నవతెలంగాణ-దండేపల్లి

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 10వ తరగతి ప్రత్యేక తరగతులను రాష్ట్ర పరిశీలకులు హన్మాండ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను తరగతులు సరిగా నిర్వహిస్తున్నారు లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ సిబ్బంది నుండి పలు వివరాలు సేకరించారు. విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. ఏవైనా సందేహాలుంటే ఉపాధ్యాయులతో నివృత్తి చేసుకోవాలని సూచించారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే దృక్పథంతో మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు కొండు జనార్దన్, విద్యాసాగర్, సంతోష్, ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి, ఉపాధ్యాయులు అప్పల మనోహర్, సంగర్ష్ రాజేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సహకరించాలి



నవతెలంగాణ-జైపూర్

జాతరలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా భక్తులు సహకరించాలని జైపూర్ ఏసీపీ నరేందర్ కోరారు. మూడు రోజుల పాటు కొనసాగు వేలాల జాతరలో 50 సీసీ కెమెరాల ఎక్కడికక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం సీసీ కెమెరాలను ప్రారంభించిన ఆయన జాతర బందోబస్తు విషయమై మాట్లాడారు. వేలాల జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బంది కల్గకుండా ఇద్దరు సీఐలు, 10 మంది ఎస్సైలు, 16 మంది ఏఎస్సైలతో పాటు మొత్తంగా 477 మంది పోలీసులు ఐదు స్పెషల్ పార్టీలతో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జాతర ప్రాంగణంలో గుట్టపైన జాతర మొత్తంగా 50 సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో జాతర మొత్తంగా సీసీ టీవీ కెమెరాల పర్యవేక్షణలో ఉంచినట్లు తెలిపారు. మహిళల భద్రత కోసం మహిళా పోలీస్ సిబ్బందిని, షీ టీమ్స్, క్రైమ్ జరగకుండా మఫ్టీ టీమ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసుల సూచనలు పాటిస్తూ సూచించిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సీఐ రాజు, స్థానిక ఎస్సై రామకృష్ణ, మంచిర్యాల రూరల్ సీఐ సంజీవ్, మంచిర్యాల ట్రాఫిక్ సీఐ నరేష్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య సిబ్బందికి సన్మానం

నవతెలంగాణ-కోటపల్లి

మండలంలోని జనగామ గ్రామ పంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేసినందుకు గ్రామ సర్పంచ్ గట్టు లక్ష్మణ్‌గౌడ్ వైద్య బృందానికి శుక్రవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశానుసారం వారం రోజులు గ్రామ ప్రజలకు కంటి వైద్య పరీక్షలు చేశారని తెలిపారు. డాక్టర్‌లకు సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు గరీబ్‌ఖాన్, ఉప సర్పంచ్ తలండి శంకర్, బీఆర్‌ఎస్ నాయకులు గంట దామోదర్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సంగెం శ్రీనివాస్, గట్టు సందీప్‌గౌడ్, గట్టు రమేష్‌గౌడ్, గట్టు శ్రీనివాస్‌గౌడ్, పురెళ్ల శంకర్, అడ్డూరి సమయ్య, గంట అశోక్‌గౌడ్, తగరం వెంకట్, పాల్గొన్నారు.

**ఆలుగామలో..**

మండలంలోని ఆలుగామలో శుక్రవారం కంటి వెలుగు ముగింపు కార్యక్రమం గ్రామ సర్పంచ్ కుమ్మరి సంతోష్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రారంభించిన కంటి వెలుగు తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా కొనసాగుతోందన్నారు. గ్రామంలో వారం రోజులుగా క్యాంప్ నిర్వహించిన వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు, ఆశా వర్కర్లు, సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నూతన కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే

**ఆసిఫాబాద్ :** నూతనంగా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బోర్కడే హేమంత్ సహదేవ్‌రావును ఎమ్మెల్యే ఆత్రం సక్కు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 8 మండలాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి, ఆసిఫాబాద్ పట్టణ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి, ఆదివాసుల ప్రత్యేక సమస్యల గురించి చర్చించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గాదవేణి మల్లేష్, మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకన్న, సలాం, బండి సాయి యాదవ్ పాల్గొన్నారు.

## వాహనదారులు ధ్రువపత్రాలు కలిగి ఉండాలి

**జన్నారం :** వాహనదారులు అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలని ఎంవిఐ రాహుల్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని ట్రాక్టర్‌ను పట్టుకొని జరిమానా విధించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఇన్సూరెన్స్, ఆర్సీ కలిగి ఉండాలన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**రామకృష్ణాపూర్ :** అనారోగ్యంతో బాధపడుతున్న పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు ఏబ్‌నైజర్‌కు శుక్రవారం పట్టణ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా బాల్క ఫౌండేషన్ ద్వారా రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు పాల్గొన్నారు.

## మైనార్టీ రుణాలకు ఇంటర్వ్యూలు

**వేమనపల్లి :** ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓ అల్లూరి లక్ష్మయ్య, నీల్వాయి టీజీబీ మేనేజర్ శివశంకర్ ఆధ్వర్యంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 29మంది లబ్ధిదారులకు 22 మంది లబ్ధిదారులు హాజరయ్యారని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు ఇఫ్తేకార్ అలీ, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మినారాయణ, టైపిస్టు లచ్చయ్య పాల్గొన్నారు.

# బ్యాంక్ చోరీకి విఫలయత్నం

- భవనం వెనుక భాగంలో కన్నం
- సీసీ కెమెరాలను ధ్వంసం చేసిన దుండగులు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ సురేష్ కుమార్
- నగదు పోలేదని ఎస్పీ ప్రకటన



నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలోని రవీంద్రనగర్-1 తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో దొంగలు చోరీకి విఫలయత్నం చేశారు. గురువారం అర్ధరాత్రి బ్యాంక్ బిల్డింగ్ వెనుక గోడకు రంధ్రం చేసి లోపలికి చొరబడ్డారు. ఆ తర్వాత బ్యాంక్‌లో డబ్బులు, బంగారం నిల్వ ఉంచే స్ట్రాంగ్ రుమ్‌ను గ్యాస్ కట్టర్లతో కట్ చేసేందుకు యత్నించారు. అది పూర్తిగా కట్ కాకపోవడంతో దొంగల ప్రయత్నం విఫలమైంది. ఈ క్రమంలో దొంగలు బ్యాంక్ లోని సీసీ కెమెరాలు, హార్డ్ డిస్క్, బ్యాంక్ ఆపరేటింగ్ సిస్టమ్‌ను దొంగలించుకొని వెళ్లారు. శుక్రవారం ఉదయం 9.45 గంటలకు బ్యాంక్ బాంచ్ మేనేజర్ రవీందర్‌రెడ్డి బ్యాంక్ ఓపెన్ చేసేందుకు వచ్చారు. తాళం తీస్తుండగా బ్యాంక్‌లోని వెనుక గోడ పగులగొట్టి రంధ్రం ఉండడం చూశాడు. వెంటనే అనుమానం వచ్చి స్థానిక ఎస్ఐతో పాటు బ్యాంక్ రీజినల్ మేనేజర్‌కు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. బ్యాంక్ చోరీకి యత్నించిన విషయం తెలుసుకున్న ఎస్పీ సురేష్ కుమార్ ఘటన స్థలానికి చేరుకొని బ్యాంక్ లోపల పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్‌తో వివరాలు సేకరించాలని ఆదేశించారు. బ్యాంక్‌లో నగదు, బంగారం సేఫ్ అని, కేవలం సీసీ కెమెరాలు, హార్డ్ డిస్క్, కొన్ని వస్తువులే ఎత్తుకెళ్లారని ఎస్పీ తెలిపారు. దొంగలను త్వరలోనే పట్టుకుంటామని చెప్పారు. ఆయన వెంట కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్, కౌటాల సీఐ బుద్దే స్వామి, ఎస్ఐ విజయ్, రమేష్, ప్రవీణ్‌కుమార్, వెంకటేష్, రాకేష్ ఉన్నారు.

# ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు


లక్షెట్టిపేట్‌లో..

నవతెలంగాణ-లక్షెట్టిపేట్

సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఎమ్మెల్యే దివాకర్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉత్కూర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి, అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈలాంటి జన్మదిన వేడుకలు సీఎం కేసీఆర్ మరెన్నో జరుపుకోవాలన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం దేశానికే ఒక నమూనా అని వివరించారు. తెలంగాణలో నూతన సచివాలయానికి బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టిన కేసీఆర్‌ను అందరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగయ్య, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పాదం శ్రీనివాస్, మండలాధ్యక్షుడు చుంచు చిన్నయ్య, ఉపాధ్యక్షుడు అంకతి రమేష్, యూత్ అధ్యక్షుడు అంకతి గంగాధర్, సర్పంచ్‌లు గోళ్ల రవీందర్, రాగుల రాజేశం, నాయకులు వెంకటస్వామిగౌడ్, శ్రీకాంత్, దొంత నర్సయ్య, సుమన్, తిరుపతి పాల్గొన్నారు.

**రామకృష్ణాపూర్ :** బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం మందమర్రి, రామకృష్ణాపూర్ మున్సిపాలిటీలో పార్టీ నాయకులు, అధికారులు ఘనంగా నిర్వహించారు. మందమర్రి మున్సిపాలిటీలోని వీటీసీ కార్యాలయంలో రక్తదాన శిబిరం, ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినులకు నోట్‌బుక్స్, ప్యాడ్స్ పంపిణీ చేశారు. సూపర్ బజార్‌ని బీఆర్ఎస్ కార్యాలయంలో నాయకులు కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**జన్నారం :** కేసీఆర్ నాయకత్వంలోనే దేశం అభివృద్ధి చెందుతుందని ఎంపీపీ మాదాడి సరోజన, జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, పార్టీ అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుతార్ వినయ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోట్ల రాజేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్లు శీలం రమేష్, నాసాని రాజన్న, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మమ్మద్ రియాజుద్దీన్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జాడి గంగాధర్, సర్పంచ్ జక్కు భూమేష్, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి సిటీమల భరత్ కుమార్ పాల్గొన్నారు.

**కోటపల్లి :** చెన్నూర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి కార్యకర్తలు రక్తం దానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకుడు కెసిఆర్ జన్మదిన సందర్భంగా రక్తం దానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


జన్నారంలో..

**రెబ్బెన :** కేసీఆర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. గెస్ట్‌హౌజ్‌లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జుమ్మిడి సౌందర్య ఆనందర్, సర్పంచ్ బొమ్మినేని అహల్యాదేవి, ఉప సర్పంచ్ మడ్డి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్‌కుందారపు శంకరమ్మ, కోఆప్షన్ సభ్యులు జహీరొద్దీన్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు మోడెం సుదర్శన్‌గౌడ్, మహిళా మండలి అధ్యక్షురాలు అరుణ, మాన్యం పద్మ, వార్డుసభ్యులు రాజేష్, హన్మంతు, కోదండ రామాలయం డైరెక్టర్ నవీన్‌కుమార్ జైస్వాల్, భుజంగ్‌రావు, నాయకులు శ్రీధర్, పల్లె రాజేశ్వర్‌రావు, శాంతి, రాజేష్, అశోక్, కిశన్, జహీర్‌బాబా, నర్సిములు పాల్గొన్నారు.

**జైపూర్ :** కేసీఆర్ జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి కేట్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోదరి రమాదేవి లక్ష్మన్, జెడ్పీటీసీ మేడి సునిత తిరుపతి, పార్టీ అధ్యక్షులు బలమూరి అరవిందరావు, ప్రధాన కార్యదర్శి పాలమాకుల సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షులు గుండు తిరుపతి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నెల రోజుల్లో సూపర్ స్పెషాలిటీకి వైద్యులు

- నయాపైసా ఖర్చు లేకుండా ఆధునిక వైద్యం
- రాష్ట్ర వైద్యవిద్య సంచాలకుడు రమేష్‌రెడ్డి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి నెల రోజుల్లోగా కొత్త వైద్యులొస్తారని రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని రాష్ట్ర వైద్యవిద్యా సంచాలకుడు రమేష్‌రెడ్డి అన్నారు. మరో ఆరు నెలల్లోగా పూర్తిస్థాయిలో వైద్య సేవలు లభించే ఆస్కారం ఉంటుందని వివరించారు. గురువారం రాత్రి ఆదిలాబాద్‌కు వచ్చిన రిమ్స్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి వైద్యులతో సమావేశమయ్యారు. శుక్రవారం ఉదయం సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని సందర్శించి వివిధ విభాగాలను పరిశీలించారు. ఇక్కడ సమకూర్చిన సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని వివిధ మెడికల్ కళాశాలలను సందర్శిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం సూపర్ స్పెషాలిటీ వైద్యుల కొరత తీవ్రంగా వేధిస్తోందని అందుకే అవసరమైన స్పెషలిస్టులు లభించడం లేదని తెలిపారు. వేరే రాష్ట్రానికి చెందిన వైద్యులను కూడా కాంట్రాక్టు పద్ధతిలో నియమించేలా వెసులుబాటు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే రాష్ట్రంలో 1400 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ కానున్నాయని ఇందులో అవసరం మేరకు ఆదిలాబాద్ సూపర్‌స్పెషాలిటీలో ఆస్పత్రిలో నియమించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తామని వివరించారు. ఇక్కడ అన్ని రకాల పరికరాలు ఉన్నాయని కార్పొరేట్ స్థాయిలో సదుపాయాలు ఉన్నాయని ఎండోస్కోపి, కిడ్నీ తదితర వ్యాధిగ్రస్తులకు ఇక్కడే వైద్యం లభించడం శుభపరిణామమన్నారు. ఆదిలాబాద్ జిల్లావాసులు ఇతర ప్రాంతాలకు వైద్యం కోసం వెళ్లాల్సిన అవసరం లేదని త్వరలోనే ఇక్కడ ఆధునిక వైద్య సేవలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్‌రాథోడ్, సూపరింటెండెంట్ అశోక్, వైద్యులు ఇద్రిస్‌అక్సానీ, చంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత కలెక్టరేట్ పనులు త్వరగా పూర్తి చేయాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రజలకు ప్రభుత్వ సేవలను ఒకే చోట లభించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తలపెట్టిన సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణాలలో భాగంగా జిల్లాలో చేపట్టిన సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత శుక్రవారం మొదటిసారిగా జిల్లా కేంద్రంలో నిర్మితమవుతున్న సమీకృత కలెక్టరేట్ భవన పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణం తుది దశలో ఉందని, ఆయా శాఖలకు కేటాయించిన కార్యాలయాలలో మిగిలి ఉన్న విద్యుత్, పరికరాల ఏర్పాటు, ఆయా శాఖల జిల్లా అధికారుల చాంబర్లు, ఉద్యోగులకు కేటాయించిన స్థానాలలో ఫర్నిచర్ ఇతరత్రా పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు వారి పిల్లలతో వచ్చినప్పుడు వారి కొరకు ప్రత్యేక గదిని ఏర్పాటు చేసి పిల్లల పర్యవేక్షణకు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారులను నియమిస్తామని తెలిపారు. సమీకృత కలెక్టరేట్ భవన ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ఉద్యానవనం ఏర్పాటు చేసి పూల మొక్కలు, నీడనిచ్చే చెట్లను నాటించి సంరక్షించాలని సూచించారు. నిర్మాణ పనులలో భాగంగా ఉన్న ప్రహరీ గోడ, రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిపాలన సౌలభ్యం, ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం చేపట్టిన సమీకృత కలెక్టరేట్ భవనాన్ని త్వరలోనే ప్రారంభించి ప్రజలకు సేవలు అందించేందుకు సిద్ధం చేస్తామని తెలిపారు.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR ADILABAD**
**ARB.NO. 582 of 2021**

**Between:**
KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED.,
Mancherial -Branch ... Disputant
A N D
**Sri. Nomula Durga Prasad & Others** .....Opponents

1. Sri. Nomula Durga Prasad, S/o. Ramesh Goud, Age: 37 Yrs, Occu: Business, R/o. H.No: 19-27, Bhagya Nagar, Mandamarri, Dist: Mancherial.
2. Sir. Neeli Anjaneyulu, S/o. Ramulu, Age: 44 Yer, Occu: Genaral, Mazduor, O/o. GDK-11A Ramagudam, R/o, Q.No: ST2-200, Busstand, Colony, Godavari khani, Pedapally.
4. Smt. Nomula Bhagyalakshmi, W/o. Durgaprasad, Age: 32 Yrs, Occu: House Wife, R/o. H.No:19-27, Bhagya Nagar, Mandamarri, Dist: Mancherial.

Take notice that the above dispute is filed against you and others for recovery of amount. This notice was issued to you, but you have failed to receive the same,the above dispute is posted on 04-03-2023 at 11:00 A.M. For your appearance on that day you have to appear in person before the Deputy Registrar of Chits referred above. Other wise the case will be decided ex-parte.

//By order of This Office//
**sd/-DEPUTY REGISTRAR OFCHITS/ARBITRATOR ADILABAD**

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR ADILABAD**
**ARB.NO. 499 of 2022**

Between:
KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED.,
Nirmal -Branch ...Disputant
A N D
**Mr. Mohan Sagar Rathod & Others** ....Opponents

1. Mr. Mohan Sagar Rathod, S/o. Kishtaiah, Aged About: 43 Years, Occ: Driver, O/O. T.S R.T.C Nirmal, R/O. H.No: 5-6-97/12, Budhawar Pet, Nirmal.
3. Mr. Uttam Rao Ade, S/o. Ramji, Aged About 47 Years, Occ: S.G.T, O/O. M.P.U.P.S Bhagya Nagar, R/O. H.No: 3-36, Siripally Thanda, Doderna, Nirmal.
5. Mr. Suresh Rathod, S/o. Dhoop Singh, Aged About 45 Years, Occ: S.G.T, O/O. M.P.P.S Neradi gonda, R/O. H.No: 1-53, Bandrav Thanda Potya, Sarangapur, Nirmal.

Take notice that the above dispute is filed against you and others for recovery of amount. This notice was issued to you, but you have failed to receive the same,the above dispute is posted on 04-03-2023 at 11:00 A.M. For your appearance on that day you have to appear in person before the Deputy Registrar of Chits referred above. Other wise the case will be decided ex-parte.

**//By order of This Office//**
**sd/-DEPUTY REGISTRAR OFCHITS/ARBITRATOR ADILABAD**

## వంద శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

- మాధ్యమిక విద్యాధికారి రవీందర్ కుమార్

నవతెలంగాణ-నార్నూర్

ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు వార్షిక పరీక్షలో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు అధ్యాపకులు, ప్రత్యేక తరగతులు నిర్వహించి కృషి చేయాలని జిల్లా మాధ్యమిక అధికారి సి.రవీందర్ కుమార్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు. కళాశాలలో పలు రికార్డులు తనిఖీ చేసి, వార్షిక పరీక్షలపై సలహా సూచనలు ఇచ్చారు. అనంతరం సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మొక్కలను నాటారు. వారి వెంట డీఈసీ సభ్యులు శ్రీనివాస్, కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలాజీ కాంబ్లే, అధ్యాపకులు ఏఎల్ సుజాత, వై.తిరుపతిరెడ్డి, టి.ఉదయ్ రెడ్డి, రాథోడ్ శ్రీనివాస్, దోమకొండ సుజాత, లోకండే శారద, పవార్ గజానంద్, సీహెచ్ రుక్మిణి ఉన్నారు.

## జిల్లా పోలీస్ జాగిలానికి రాష్ట్ర స్థాయి పథకం

నవతెలంగాణ-నిర్మల్

జిల్లా పోలీస్ జాగిలానికి రాష్ట్ర స్థాయి మూడవ పతకం దక్కింది. ఎస్పీ ప్రవీణ్ కుమార్ శుక్రవారం క్యాంపు కార్యాలయంలో జాగిలం సంరక్షకున్ని అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. హైదరాబాద్ మొయినాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటిలిజెన్స్ ట్రెనింగ్ అకాడమీలో 8 నెలల శిక్షణలో భాగంగా 28 పోలీస్ జాగిలాలు పోటిపడి శిక్షణ పూర్తిచేసుకున్నాయని తెలిపారు. ఈ శిక్షణలో జిల్లాకు చెందిన హంటర్ లాబ్ జాతి జాగిలం (బ్రోస్) మూడవ పథకం సంపాదించిందని అన్నారు. నేర పరిశోధనలో పోలీసు జాగిలాలు కీలకమైనవన్నారు. హత్య, దోపిడి, దొంగతనాలలో నిందితులను పట్టించడం, సంఘవిద్రోహ అమర్చే పేలుడు పదార్థాలను గుర్తించి ప్రాణం, ఆస్తినష్టం నివారించడంలో వీటిని ఉపయోగిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ రమేష్, జాగిలం సంరక్షకుడు మధుకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## పేరుకే రిమ్స్ సూపర్ స్పెషాలిటీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అత్యంత వెనుకబడిన జిల్లా ఆదిలాబాద్ అని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం, స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లాకు రూ.110 కోట్ల నిధులతో రిమ్స్ ఆస్పత్రిని మంజూరు చేయించారని ఆదిలాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో నివసించే పేద గిరిజనులు, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఆదిలాబాద్‌కు రిమ్స్‌ను మంజూరు చేశారని అన్నారు. ప్రజలు ప్రయివేటు ఆస్పత్రుల చెరలో చిక్కుకొని నిలువు దోపిడీకి గురైతున్నారని అన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు. రిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆదిలాబాద్ జిల్లాలో పేరుకే పెద్ద ఆస్పత్రి అని చెపుతున్నారు. అక్కడ ఆ స్థాయిలో పేదలకు వైద్య సేవలు అందుబాటులో రాలేవని ఆరోపించారు. అరకొర వైద్యులతో వారంలో రెండు మూడు రోజులు ఓపీ సేవలు అందుబాటులో ఉంచడం కాకుండా ప్రతి రోజు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో పూర్తిస్థాయిలో వైద్య సేవలు పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేకపోవడం సిగ్గు చేటని అన్నారు. ఈ సమావేశంలో ఎస్టీ సెల్ జిల్లా చైర్మెన్ సెడ్మాకి ఆనంద్ రావు పాల్గొన్నారు.

## నిరూపయోగంగా దోబీ ఘాట్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అదిలాబాద్ పట్టణంలోని పిట్టలవాడలో అత్యాధునిక సౌకర్యాలతో దోబీ ఘాట్‌ను నిర్మించారని, సంవత్సరం పూర్తవుతున్న కానీ దాన్ని వినియోగంలోకి తీసుకోరాలేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసిని రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ధోబి ఘాట్‌ను ఆమె పరిశీలించి, అనంతరం మాట్లాడారు. దాదాపు రూ.50లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన అత్యాధునిక ధోబి ఘాట్‌ను ప్రారంభించి, సంవత్సరమవుతున్న ఇంకా పూర్తి స్థాయిలో వినియోగంలోకి రాలేదన్నారు. ఆధునిక యంత్రాలతో రజకుల కోసం ఏర్పాటు చేసిన నిర్వహణ అనేది లేక యంత్రాలు తుప్పు పట్టి పాడైపోయే అవకాశం ఉందని అన్నారు. కేవలం కమీషన్ల కోసం ఆశపడి ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా తాళం తీసి రజకులకు అందుబాటులో ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట నాయకులు శివయ్య సంతోష్ కొత్తపెల్లి, కాంత, సతీష్ రెడ్డి, అశాంత్, రోహిదాస్, సాయి ఉన్నారు.

## మార్కెట్ యార్డ్‌కు మూడు రోజులు సెలవు

నవతెలంగాణ-బేల

మహాశివరాత్రి పండుగ సందర్భంగా బేల సబ్ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు నిలిపివేయడం జరుగుతుందని జైనథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18న మహాశివరాత్రి, 19న ఆదివారం, 20న సోమవారం రోజు అమావాస్య రావడంతో వరుసగా మూడు రోజులు సెలవు ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 21 నుంచి యదావిధిగా పత్తి కొనుగోలు చేయబడునని పేర్కొన్నారు. ఈ విషయాన్ని జైనథ్, బేల మండలాల రైతులు గమనించాలని కోరారు.

## తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్అర్బన్

తల్లితండ్రుల కలలను సాకారం చేసేలా యువత కష్టపడి లక్ష్యాలను సాధించాలని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం పట్టణంలోని టీటీడీసీలో ఏర్పాటు చేసిన ఉద్యోగుల ఎంపిక కార్యక్రమంలో పాల్గొని గురువారం నిర్వహించిన జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు టెలికాం ఇండస్ట్రీలోని పలు కంపెనీలలో చేరేందుకు నియామక పత్రాలను అందజేశారు. టెలికాం ఇండస్ట్రీలోని పలు కంపనీలలో ఉద్యోగాల భర్తీ కోసం గురువారం ఇంటర్వ్యూలను నిర్వహించగా అందులో ఎంపికైన వారికి ఎమ్మెల్యే రామన్న నియామక పత్రాలను అందచేశారు. జాబ్ మేళాకు సుమారు అయిదు వందల అభ్యర్థులు హాజరు కాగా, అందులో 260 మంది అభ్యర్థులు సదరు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలంటే కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. యువత అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీఆర్డీఓ కిషన్, ఆయా కంపనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

### రైతులు పండించిన

# ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

- శనగ కొనుగోళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే విఠల్ రెడ్డి



నవతెలంగాణ-కుభీర్

మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం శనగ కొనుగోళ్లు ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ రేకుల గంగా చరణ్ మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల రైతులు కష్టపడి పండించిన పంటలకు మద్దతు కల్పించేందుకు ప్రభుత్వం ద్వారా కొనుగోళ్లు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా రైతులకు రూ.5,335 మద్దతు ధర కల్పించి, ప్రతి గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. దీంతో పాటు రైతులకు గత వారం రోజుల నుంచి విద్యుత్ సరఫరా వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడటం చూసి తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యేలు అందరూ కలిసి సీఎం దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. విద్యుత్ సమస్యను పరిష్కరించడం జరిగిందని అన్నారు. దీంతో ఇప్పుడు రైతులకు 18 గంటల విద్యుత్‌ను అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు మండల నాయకులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోహియోద్దీన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అనిల్, కోఆప్షన్ సభ్యుడు దత్తు హరి పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, మాజీ జెడ్పీటీసీ శంకర్ చవాన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సంతోష్ యూత్ అధ్యక్షుడు రాజేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రమేష్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు పుప్పాల పీరాజి, వ్యాపార వేత్త రఫిక్ సెట్, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీ, బీఆర్ఎస్ కార్యకర్తలు, బైంసా వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పశుమిత్రలకు వేతనం నిర్ణయించాలి



నవతెలంగాణ-కడెం

రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ పరిధిలో పనిచేస్తున్న పశుమిత్ర పశువైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న పశుమిత్ర పేరుతో పశువులకు ఆరోగ్యపరమైన సేవలు ఎలాంటి పారితోషకం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చేయించుకొంటుందని పశుమిత్ర యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు నులిగొండ రజిత అన్నారు. తహసీల్దార్‌కు వేతనం నిర్ణహించాలని కోరుతూ శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ డిపార్ట్‌మెంట్‌లో రాష్ట్రవ్యాప్తంగా 2500 మంది పశుమిత్రులు గత 8 సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్నారని అన్నారు. ఎక్కువ మంది మహిళలే ఉన్నారు. వీరికి ఐకేపీ ద్వారా శిక్షణ ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పారితోషికాలు నిర్ణయించకుండా, పశువైద్య శాఖలో పశుమిత్రలుగా నియమించారు. వీరికి తన ఊరుతో పాటు సబ్ సెంటర్ పరిధిలోని రైతులకు సంబంధించిన పశువుల ఆరోగ్య సమస్యలను రాత్రనక పగలనక ఎప్పుడు పిలిస్తే అప్పుడు వెళ్లి ఆవులు, గేదలు, మేకలు, గొర్రెలు, కోళ్లు, కుక్కలు జంతువులకు వైద్యపరమైన కృత్రిమ గర్భదారణ, వాక్సిన్, టీకాలు వేయటం, నట్టల మందు వేయటం, శస్త్ర చికిత్సలు, గాలి కుంటు వ్యాధి, నీలి నలికా వ్యాధి, పొచ్చమ్మ వ్యాధి, దొబ్బ వ్యాధి తదితర సేవలు అందిస్తున్నామని అన్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పారితోషకం లేకుండా పశుమిత్రలతో వెట్టి చాకిరి చేయించుకోవడం చాలా శోచనీయమని అన్నారు. వీరు ఆశా వర్కర్స్ వలె ప్రభుత్వమే బాధ్యత తీసుకొని వేతనం నిర్ణయంచాలని డిమాండ్ చేశారు. వేతనం నిర్ణయించకుండా వెట్టి చాకిరీ చేయించుకోవడం చాలా దుర్మార్గమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే మహిళా కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకోవడం సిగ్గుచేటని అన్నారు. రాబోయే రోజుల్లో పశుమిత్రలు పోరాట మార్గం ద్వారా హక్కులు సాధించుకుంటామని అన్నారు. జనవరిలో ఛలో హైదరాబాద్ కార్యక్రమ నిర్వహణ చేయాలని, తీర్మానం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రజిత, మండల కార్యదర్శి విజిత, నాయకులు వసంత పాల్గొన్నారు.

# మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలి




నవతెలంగాణ-తాంసి

మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని మండల సర్పంచ్‌లతో పాటు జెడ్పీటీసీ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ మంజుల శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు రవాణా శాఖ అధికారులను నిలదీశారు. వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ ప్రగతి నివేధికను వివరిస్తూ వేసవి కాలంలో వేసిన పంటల సాగు నమోదు చేసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. పంచాయతీ రాజ్ ఏఓ మజర్ వివరిస్తూ ఎన్ఆర్ఈజీఎస్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి మండలంలోని పలు గ్రామ పంచాయతీలకు రూ. 2 కోట్ల 40 లక్షలు మంజూరు చేశామని అన్నారు. పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు. వైద్యాధికారి శ్రావ్య మాట్లాడుతూ కంటి వెలుగు కొనసాగుతుందని అన్నారు. ఇప్పటి వరకూ 2800 మందికి చికిత్సలు చేయడం జరిగిందని అన్నారు. రోడ్డు రవాణా శాఖ అధికారి రాములు వివరిస్తుండగా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కలుగా జెసుకొని మండల కేంద్రానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో సిగ్గు చేటుగా ఉందన్నారు. ప్రతి సమావేశానికి ఆర్టీసీ అధికారులకు వచ్చి బస్సు పంపిస్తామని చెప్పి వెళ్లిపోవడం జరుగుతుందని అన్నారు. బస్సు సౌకర్యం కల్పిస్తేనే సమావేశానికి రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీ ఎంపీడీఓ రవీందర్, తహసీల్దార్ శ్రీదేవి, జెడ్పీటీసీ రాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

# ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నిర్మల్

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం కేసీఆర్ 69వ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిలుగా జెడ్పీచైర్మెన్ కోరిపెల్లి విజయలక్ష్మి, రాంకిషన్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గంగ్రత్ ఈశ్వర్ హాజరయ్యారు. కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం జిల్లా ప్రసూతి ఆస్పత్రిలో గర్భిణీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్ ప్యాకేట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కొరిపెల్లి రామేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక రమణ, జిల్లా అధికార ప్రతినిధి ముడుసు సత్యనారాయణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మారుగొండ రాము, ప్రధాన కార్యదర్శి హజ్ కమిటీ సభ్యులు ఎండీ నజీరోద్దిన్, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ శ్రీకాంత్ యాదవ్, పట్టణ యూత్ అధ్యక్షులు అప్పాల వంశీ, విప్ నెరేళ్ల వేణు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవర రాఘవేందర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ కొప్పుల శ్రీధర్, జాగృతి అధ్యక్షులు లక్ష్మణా చారి, దేవరకోట ఆలయ డైరెక్టర్లు నేళ్ల అనిల్, కౌన్సిలర్లు యస్.పి రాజు, రామగోని తులసి నర్సాగౌడ్, గంగ్రత్ రమణ, బిట్లింగ్ నవీన్, ఖాజా మాజిదొద్దిన్, నల్లూరి పొశెట్టి, అదుముళ్ల పద్మాకర్, అడపా పొశెట్టి, సలిమ్, తౌహీద్ ఉద్దీన్ రప్పు, మాజీ కౌన్సిలర్ పతికే శ్రీనివాస్, ఖాసిమ్,శ్రీనివాస్, హరీశ్ జి.రమేష్, భూపతి, నాయకులు పాల్గొన్నారు.

**కడెం :** మండల కేంద్రంలోని స్థానిక హరిత రిసార్ట్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్ గుప్తా ఆధ్వర్యంలో శుక్రవారం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఎస్సీ బాలుర పాఠశాలలో విద్యార్థులకు బీఆర్ఎస్ నాయకులు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు విద్యార్థులతో మాట్లాడుతూ భవిష్యత్‌పై మంచి నిర్ణయాలు తీసుకుంటూ జీవితంలో అత్యునత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యార్థి దశ నుండే తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సిరికొండ :** సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నర్మద పెంటన్న, కొండాపూర్ శివారులో ఉన్న పురాతన శివాలయంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలాజీ, ఉప సర్పంచ్ తోకల చిన్న రాజన్న, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు బత్తుల అశోక్, మండల నాయకులు షేక్ బషీర్, లతీఫ్, నర్సయ్య, బియ్యాల మల్లేష్, గణేష్, కదం సూర్య కాంత్, లోకండే సునీల్, గొర్ల శంకర్, గురుమూర్తి, రవి పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**నార్నూర్ :** సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం మండలంలోని ఖైర్‌డాట్వా గ్రామపంచాయతీలో ఉపాధిహామీ కూలీలు, సిబ్బంది, సర్పంచ్ కనక సేవంతా ప్రభాకర్ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. కేసీఆర్ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన వివిధ పథకాలను కూలీలకు వివరించారు. కార్యక్రమంలో టీఏ సచిన్ జాదవ్, కార్యదర్శి ఉపాధిహామీ సిబ్బంది ఉన్నారు.

**నార్నూర్ :** సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో జెడ్పీ చైర్మెన్ జనార్ధన్ రాథోడ్ రోగులకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్లు, పంపిణీ చేశారు. ముందుగా మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబురాలు చేశారు. కేసీఆర్ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కనక మోతూబాయి, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ జాదవ్, పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మెన్ సురేష్ ఆడే, స్థానిక సర్పంచ్ గజానంద్ నాయక్, నాయకులు దస్తగిరి, ఖాసీం, రమేష్ రాథోడ్, సుభాష్ రాథోడ్, భీంపూర్ సర్పంచ్ విష్ణు రాథోడ్‌తో పాటు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

**ఖానాపూర్ :** సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టీజీఓ అధ్యక్షులు అజ్మీరా శ్యామ్ నాయక్ కేక్ కట్ చేసి ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్ మండల అధ్యక్షుడు రాజ గంగన్న, పాక్స్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ప్రదీప్, శ్రీధర్ గౌడ్, ద్యవతి రాజేశ్వర్, నియోజకవర్గ విద్యార్థి నాయకుడు శోభన్, మణికంఠ, నగేష్ ఉన్నారు.

**బాసర :** సరస్వతీ క్షేత్రంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు అర్చకులు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో సీఎం కేసీఆర్ పేరిట ప్రత్యేక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణ్ రావు, పీఏసీఎస్ చైర్మెన్ వెంకటేష్ గౌడ్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, నాయకులు కోర్వ శ్యామ్, మల్కన్నా యాదవ్, జ్ఞాని పటేల్, దేవేందర్, మల్లయ్య యాదవ్, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ రామారావు పాల్గొన్నారు.

**ఆదిలాబాద్అర్బన్ :** సీఎం కేసీఆర్ 69వ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రామన్న భారీ కేక్ కట్ చేయగా, మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ ఎమ్మెల్యేకు కేక్ తినిపించారు. అనంతరం 93 మంది లబ్ధిదారులకు చీరలతో పాటు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టి రాష్ట్ర ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, నాయకులు మెట్టు ప్రహ్లాద్, సాజిదోద్దీన్, దాసరి రమేష్, నాయకులు స్వరూప రాణి, బొడగం మమత, అశ్రాఫ్, రోకండ్ల రమేష్, దుర్గం శేఖర్, రంగినేని శ్రీనివాస్, బాల శంకర్ కృష్ణ, అయూబ్ పాల్గొన్నారు.

**బజార్‌హత్నూర్ :** మండలంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని జాతర్ల గ్రామంలోని క్రీడా పాఠశాలలో కేసీఆర్ జన్మదిన వేడుకల్లో భాగంగా మాజీ ఎంపీ గోడం నగేష్ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి గురించి కోనియాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఈశ్వర్, నాయకులు డబ్బుల శేఖర్, ననాం రమణ, ఆల్కే గణేష్, సూది నందు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఉట్నూర్ జెడ్పీటీసీ సభ్యురాలు చారులత రాథోడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని జాలంతండా, సక్కరామ్ తండా గ్రామాల్లో నిర్వహించిన హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న సంక్షేమ పథకాలను, అధికార పార్టీ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని అన్నారు. అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వానికి 8 సంవత్సరాలు పూర్తయిన ఖానాపూర్ నియోజకవర్గంలో ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేక పోయారని తెలిపారు. తమ పాలనలో ప్రతి ఒక్కరికి ఇండ్లు కట్టించామని వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఇందులో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సోమోరే నాగోరావు, దేవసింగ్, సంతోష్, ప్రహ్లాద్, గులాబ్ ఉన్నారు.

## కాంట్రాక్టర్‌పై డీఎంఈకి ఫిర్యాదు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రిమ్స్ సూపర్ స్పెషాలిటీతో పాటు రిమ్స్‌లో పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగుల పట్ల కాంట్రాక్టర్ అవలంబిస్తున్న విధానాలను నిరసిస్తూ వైద్య ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం డీఎంఈని కలిసి కృష్ణ కన్స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్‌పై ఫిర్యాదు చేశారు. అంతకు ముందు జిల్లా కేంద్రానికి వచ్చిన డీఎంఈ రమేష్‌రెడ్డిని వైద్య ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బండారి కృష్ణ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు వారి వేతనాల చెల్లింపులు కోతలు విధిస్తూ అన్యాయం చేస్తున్నారని అన్నారు. అంతే కాకుండా సదరు కృష్ణ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ కార్మికుల పట్ల దురుసుగా ప్రవర్తించడం, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సకాలంలో వేతనాలు చెల్లించాలని కాంట్రాక్టర్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లగా వారిని విధులు నుంచి తొలగిస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. అకారణంగా 42 మంది సెక్యూరిటీ గార్డులను, పేషంట్ కేర్‌లను, సానిటేషన్ కార్మికులను తొలగించారనే ఆరోపణలు ఉన్నాయలని అన్నారు. స్పందించిన డీఎంఈ రమేష్ రెడ్డి వెంటనే సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని షోకాస్ నోటీసులు జారీ చేయాలని, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌ను ఆదేశించారు. వినతి ఇచ్చిన వారిలో వైద్య ఉద్యోగుల సంఘం టీఆర్ఎస్‌కేవీ ప్రధాన కార్యదర్శి కోల మోహన్, నగేష్, దిలీప్, లక్ష్మి, రాము, సంతోష్, సంతోష్ ఉన్నారు.

## డాక్టర్ వేణుగోపాలకృష్ణకు ఘనసన్మానం

నవతెలంగాణ-నిర్మల్

జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఆర్ఎంఓ డాక్టర్ వేణుగోపాలకృష్ణ అందిస్తున్నా ఉత్తమ సేవలకు గాను జాతీయ, రాష్ట్ర స్థాయి పురస్కరాలు వచ్చాయని జెడ్పీచైర్‌పర్సన్ విజయలక్ష్మీ అన్నారు. శుక్రవారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయివేట్ ప్రాక్టీస్ లేకుండా ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటున్నారని అన్నారు. ప్రభుత్వ వైద్యాధికారిగా డాక్టర్ వేణుగోపాలకృష్ణ ఉత్తమ వైద్య, సామాజిక సేవలను గుర్తించి, ఉత్తమ అవార్డులు సన్మానాలు పొందుచున్నారని అన్నారు. పోలీస్ అధికారులకు సిబ్బందికి, పోస్టుమార్టం కేసులకు, మెడికొలిగల్ కేసుల విషయాల్లో సహాయ సహకరాలందిస్తూ వస్తున్నారని అన్నారు. పోలీసు క్రీడల ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ చైర్మెన్ కొరిపల్లి విజయలక్ష్మి, జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి, ఎస్పీ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా సన్మానం పొందారు. ఏఎస్పీ వెంకటేశ్వర్లు, డీఎస్పీ జీవన్‌రెడ్డి, పోలీస్, వైద్య సిబ్బంది అభినందించారు.

## నాగదేవ శివాలయంలో రుద్రహోమం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మహాశివరాత్రి పురస్కరించుకొని జైనథ్ మండలం దీపాయిగూడ గ్రామంలోని నాగదేవ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ సిబ్బంది పేర్కొన్నారు. శనివారం ఉదయం 8 గంటల నుండి రుద్రహోమం, మృత్యుంజయ హోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే 11:30 నిమిషాల ముహూర్తనా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించబడుతుందన్నారు. అలాగే ఆదివారం రోజు మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. భక్తులు అందరూ ఈ కార్యక్రమాలకు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించి, శివుని ఆశీస్సులు పొందగలరని కోరారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఖానాపూర్

కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రత్నాకర్ రావు అన్నారు. శుక్రవారం ఖానాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్జీయూకేటీలో ముగిసిన ఎఫ్‌డీపీ

నవతెలంగాణ-బాసర

ఆర్జీయూకేటీ యూనివర్సిటీలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ప్రొడక్ట్ డిజైన్, డెవలప్‌మెంట్ అడిటీవ్ మ్యానీఫ్యాక్చరింగ్ త్రీడి ప్రింటింగ్ డిజైన్‌పై నిర్వహించిన కార్యక్రమం శుక్రవారం ముగిసిందని డైరెక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. వీసీ ప్రొఫెసర్ వి.వెంకటరమణ మాట్లాడుతూ బోధన మూల్యాంకన పద్ధతుల్లో కొత్త వాటి గురించి, అధ్యాపకులకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. సమర్థవంతమైన అధ్యాపకుడిగా సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-నార్నూర్

ఉట్నూర్ కేబీ ప్రాంగణంలో ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ఈ నెల 15న డివిజన్ స్థాయిలో స్టార్ కల్చర్ ఫెస్ట్‌తో పాటు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. అందులో జామడ ఆశ్రమ విద్యార్థినిలు మంచి ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల పీడీ విశ్వనాథ్ పేర్కొన్నారు. అయా విభాగాల ఆటల పోటీలో గెలుపొందిన ప్రశంస పత్రాలు అందిన పది మంది విద్యార్థినులకు పాఠశాల పీడీని శుక్రవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు చౌహాన్ నెహ్రూ సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంపావతి, పుష్పలత, సునీత, సుజాత, విజయలక్ష్మి, రవి, హరిచంద్, కైలాష్, బాలాజీ, రాజు, శివాజీ, గంగాధర్, మల్కు ఉన్నారు.

## క్రాంతి గురు లహుజి సాల్వే 142వ వర్ధంతి

నవతెలంగాణ-నార్నూర్

క్రాంతివీర్ క్రాంతి గురు లహుజి సాల్వే 142 వర్ధంతిని శుక్రవారం తాడిహత్నూర్ గ్రామంలో క్రాంతివీర్ లహుజీ సాల్వే యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూత్ అసోసియేషన్ సభ్యుడు సూర్యవంశీ కుమార్, వాగ్మారే శుభం మాట్లాడుతూ బ్రిటిష్ వారి చెర నుంచి భారతదేశానికి విముక్తి చేయుటకై స్వతంత్రమనే క్రాంతిని రగిలించి, వివాహం చేసుకోకుండా జీవితాన్నంతా దేశం కోసం అంకితం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ మొక్కలతో అధిక లాభాలు

**నవతెలంగాణ - కౌటాల**

ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటి అధిక లాభాలు పొందాలని మండల వ్యవసాయాధికారి పాలకుర్తి రాజేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని ముత్తంపేట గ్రామంలో ఆయిల్‌ఫామ్ మొక్కలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం సబ్సిడీపై ఆయిల్‌ఫామ్ మొక్కలు అందిస్తున్నట్టు పేర్కొన్నారు. ఒక మొక్కకు రైతు కేవలం రూ.20 చెల్లిస్తే సరిపోతుందన్నారు. అంతేకాకుండా ఆయిల్‌ఫామ్ మొక్కలు సాగులో ఇతర పంటలను కూడా వేసుకోవడానికి వెసులుబాటు ఉంటుందన్నారు. పంట సాగుకు ప్రభుత్వం ఒక ఎకరానికి రూ.4200 అందిస్తుందని, ఇది నాలుగు సంవత్సరాల పాటు అందించనున్నట్టు ఆయన తెలిపారు. అనంతరం రైతుబంధు వార్షిక క్యాలెండర్‌ను రైతులకు అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ ఆదె శ్రీనివాస్, ఉప సర్పంచ్ వెంకటేశ్, రైతులు ఉన్నారు.

## గడువులోగా పనులు పూర్తి చేయాలి

**నవతెలంగాణ - కౌటాల**

మండలంలోని ఆయా గ్రామాల్లో అంతర్గత రోడ్లు వేయడానికి నిధులు మంజూరైన పనులను గడువులోగా పూర్తి చేయాలని ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కృషి వల్లనే మండల వ్యాప్తంగా రూ.రెండున్నర కోట్ల ఉపాధిహామీ నిధులు సీసీ రోడ్డు పనులకు మంజూరైనట్టు పేర్కొన్నారు. ఆ పనులను త్వరగా ప్రారంభించాలని, గడువులోగా పూర్తిచేయాలని పేర్కొన్నారు. మార్చి 10వ తేదీలోగా పనులు పూర్తయ్యేటట్టు చూడాలని సర్పంచ్‌లకు సూచించారు. సంబంధిత సర్పంచ్‌లు శ్రద్ధ పెట్టి పనులను గడువులోగా పూర్తిచేస్తే ఆయా గ్రామాల సర్పంచ్‌లకు గౌరవం దక్కుతుందన్నారు. సమావేశంలో ఎంపీడీఓ నస్రుల్లాఖాన్, పీఆర్ ఏఈ ఆత్మారాం, ఏపీఓ పూర్ణిమ, పలువురు సర్పంచ్‌లు ఉన్నారు.

## దుబ్బగూడెంలో కుల బహిష్కరణ

- బాధ్యులపై చర్యలకు ప్రజాసంఘాల డిమాండ్



**నవతెలంగాణ - కాసిపేట**

మండలంలోని దుబ్బగూడెంలో దారుణం చోటు చేసుకుంది. దుర్గం సంపత్ కుటుంబాన్ని కుల పెద్దలు కుల బహిష్కరణ చేయడంతో ఆ కుటుంబం తీవ్ర మానసిక క్షోభకు గురవుతోంది. బాధిత కుటుంబ సభ్యులు తమ వ్యక్తి గత సమస్యలపై కుల పెద్దల వద్దకు కాకుండా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారనే కోపంతో దుర్గం సంపత్ కుటుంబంతో ఎవరూ మాట్లాడవద్దని, ఎవరూ వారి ఇంటికి వెళ్లద్దని, వారిని ఎవరింటికి రానివ్వద్దని కుల బహిష్కరణ చేశారు. కులంలో ఎవరూ మాట్లాడవద్దని కుల పెద్దలు హుకూం జారీ చేశారని, ఎవరైనా ధిక్కరిస్తే వారినీ బహిష్కరిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర ఆవేదనకు గురైన బాధిత కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్లో సైతం ఫిర్యాదు చేశారు. బాధిత కుటుంబాన్ని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న, పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ సారయ్య, సమతా సైనిక్ దళ్ నాయకులు దూట రాజు, కొటారి శ్రీనివాస్, దుర్గం కిరణ్ లు పరామర్శించి వివరాలను తెలుసుకున్నారు. కుల బహిష్కరణ చేయడం హేయమైన చర్యని, కుల బహిష్కరణపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నరేశ్ డిమాండ్ చేశారు.

## ఎస్‌టీ జాబితాలో ఇతర కులాలను చేర్చితే మరో పోరాటం



**నవతెలంగాణ - కౌటాల**

ఎస్‌టీలో ఇతర కులాలను చేర్చితే తెలంగాణ పోరాటం తరహాలో మరో పోరాటం చేస్తామని రాజ్‌గోండు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు కుమురం మాంతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆదివాసీ గిరిజన కమ్యూనిటీ హాలులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీ సమావేశాల్లో 11 కులాలను ఎస్‌టీ జాబితాలో చేర్చుతామని తీర్మానం చేశారని, దాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ తరహాలో మరో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నేటికి అభివృద్ధిలో వెనుకబడి ఉన్నామన్నారు. ఇతర కులాలను ఎస్‌టీ జాబితాలో చేర్చితే తమకు వచ్చే పథకాలేవి కూడా అందకుండా పోతాయన్నారు. తమ సమస్యలను ఎమ్మెల్యే కోనేరు కోనప్ప దృష్టికి తీసుకెళ్లి సీఎంకు విన్నవించి న్యాయం జరిగేలా చూడాలని పేర్కొన్నారు. ఈ నెల 20న 9 ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. సమావేశంలో ఆదివాసీ కొలావార్ మన్నెవార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మెర్పెల్లి బ్రహ్మయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పారుపెల్లి పోచం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెర్పెల్లి సదాశివ్, గిరిజన సర్పంచ్‌లు మడావి రేణుక, మెర్పెల్లి సునంద, ఉర్వత్ జీజాబాయి, ఎడ్ల శారద, కోరెత్ చరాందాస్, సోయం సురేష్, రెడ్డి శంకర్, మాజీ సర్పంచ్ నాగయ్య ఉన్నారు.

## పల్లెప్రకృతి వనం స్థల పరిశీలన

**నవతెలంగాణ-జైపూర్**



జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రంతో పాటు మిట్టపల్లి గ్రామ శివారుల్లో బృహత్ పల్లె ప్రకృతి వనం కోసం శుక్రవారం స్థలాన్ని గుర్తించారు. మండల సర్వేయర్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ కమలతో కలిసి జాయింట్ ఇన్స్‌పెక్షన్ చేసి మిట్టపల్లి శివారులో మినీ పల్లె ప్రకృతి వనం కోసం శిఖం ఏరియాను గుర్తించారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేయతలపెట్టిన పల్లె ప్రకృతి వనం కోసం ప్రభుత్వ భూమిని గుర్తించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ నర్సింహరాజు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ కమల, వీఆర్ఏ తిరుపతి పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**నవతెలంగాణ - రెబ్బెన**

డిజిటల్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గోలేటి తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ విశ్వప్రసాద్ అన్నారు. శుక్రవారం రిజర్వు బ్యాంకు ఆదేశాల మేరకు ఖాతాదారులకు జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అంతర్గత ఫిర్యాదులు, పరిష్కార విధానం, సురక్షిత బ్యాకింగ్ పద్ధతులపై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. వినియోగదారులకు బ్యాంకు సేవలందించే విషయంలో అధికారులు, సిబ్బంది అసంతృప్తిగా వ్యవహరిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. బ్యాంకు పరిధిలో వినియోగదారులకు అన్ని రకాల బీమా సౌకర్యాలు, బంగారు ఆభరణాలపై రుణాలు, వ్యవసాయ రుణాలు, నిబంధనల మేరకు అందిస్తామని తెలిపారు. సామాజిక భద్రత పథకాలు, జీవనజ్యోతి బీమా యోజన, సురక్షా బీమా పథకం, అటల్ పెన్షన్ యోజన పథకం, ఇన్సూరెన్స్ పథకాల గురించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ స్రావన్, క్యాషియర్ సురేష్, బ్రాంచ్ స్టాఫ్ ఇమ్రాన్, జనార్దన్, ఐకేపీ సిబ్బంది రవి, కృష్ణ, గోలేటి గ్రామస్తులు పాల్గొన్నారు.

**కౌటాల :** భారతీయ రిజర్వు బ్యాంకు వారి ఆదేశాల మేరకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ నరసింహ స్వామి శుక్రవారం మండలంలోని వైగాం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఖాతాదారులు మొబైల్ బ్యాంకు సేవలు, రుణాల్లో రకాలు, వినియోగం గురించి తెలియజేశారు. ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, ఖాతాదారులు ఎవరైనా మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. ఆయన వెంట ఫీల్డ్ ఆఫీసర్ మనోహర్, సీఎస్‌టీలు ప్రకాష్, గజానన్, పుండలీక్, బావోజీ, బాబురావు, రైతులు ఉన్నారు.

# తెలంగాణ స్ఫూర్తి ప్రదాత సీఎం కేసీఆర్

- జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి
- జిల్లా కేంద్రంలో ఘనంగా 69వ జన్మదిన వేడుకలు



**నవతెలంగాణ-ఆసిఫాబాద్**

తెలంగాణ స్ఫూర్తి ప్రదాత ముఖ్యమంత్రి కేసీఆర్ అని జెడ్పి చైర్‌పర్సన్ కోవ లక్ష్మి అన్నారు. కేసీఆర్ జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జెడ్పిటిసి అరిగెల నాగేశ్వరరావుతో కలిసి ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధాన పాత్ర పోషించడంతో పాటు రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అదే పట్టుదలతో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. 8సంవత్సరాల క్రితం కొత్తగా ఆవిర్భవించిన తెలంగాణ నేడు దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు. 8 సంవత్సరాల్లోనే అభివృద్ధిని పతాక స్థాయిలోకి తీసుకువెళ్లిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, మాజీ ఎంపీపీ బాలేష్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కోవ సాయినాథ్, సింగల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్ పాల్గొన్నారు.

**కౌటాల :** కేసీఆర్ పుట్టిన రోజును మండలంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ విశ్వనాథ్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమురం మాంతయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. అన్ని వర్గాల అభివృద్ధికి ఎళ్లవేళల కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరుకున్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కన్వీనర్ మెర్పెల్లి బ్రహ్మయ్య, ఎంపీడీఓ నస్రుల్లాఖాన్, ఏపీఓ పూర్ణి, పీఆర్ఏఈ ఆత్మారాం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

**మంచిర్యాల :** సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా జరిపారు. పట్టణ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు. వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. టిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్రపటం పెట్టి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దివాకర్‌రావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు పల్లపు తిరుపతి, కౌన్సిలర్లు నాయకులు గాదే సత్యం, కారుకూరి చంద్రమౌళి, సరోజ, కొండల్‌రావు, హరికృష్ణ, తాజుద్దీన్, సురేష్ బల్లువ, మాదంశెట్టి సత్యనారాయణ, శ్రీరాముల మల్లేష్, అంకం నరేష్, దగ్గుల మధు, అరుణ్ పాల్గొన్నారు.

**జైనూర్ :** మండల కేంద్రంలో జెడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు, ఎంపీపీ కుమ్ర తిరుమల విశ్వనాథ్, తహసీల్దార్ మహమ్మద్ సమీర్ హైమద్‌ఖాన్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అదేవిధంగా మండలంలో 62 కళ్యాణలక్ష్మి, 13 షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోవ లక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఎంతో సహకరిస్తుందని తెలిపారు. ఆడబిడ్డలకు కళ్యాణం కోసం రూ.1.116 లక్షల ఆర్థిక సాయం అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభుదయ, ఐకేపీ ఏపీఎం సుజాత, వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు పాల్గొన్నారు.

# వేలాల మల్లన్న జాతరకు వేళాయె..!

- గట్టు మల్లన్న గుట్టకు చేరుకుంటున్న భక్తులు
- నేడు భ్రమరాంభ మల్లికార్జునస్వామి కళ్యాణోత్సవం



**నవతెలంగాణ-జైపూర్**

నేటి నుండి మూడు రోజుల పాటు నిర్వహించబడే వేలాల మల్లన్న జాతరకు సమయం ఆసన్నమైంది. మహా శివరాత్రి పర్వదినాన గుట్టపై వెలిసిన గట్టు మల్లన్నను దర్శించుకునేందుకు భక్తుల రాక మొదలైంది. శనివారం తెల్లవారు జాము నుండి భక్తుల రాక మొదలైంది. మొదటి రోజున గట్టు మల్లన్న సన్నిధిలో గడిపిన భక్తులు మరునాటి ఉదయం వేలాలలో వెలిసిన మల్లికార్జునస్వామిని చేరుకుంటారు. మహా శివరాత్రి రోజున భక్తులు ఉపవాస దీక్షలో ఉండి గట్టు మల్లన్నను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. వేలాల మల్లన్న దర్శనార్థం వారం పది రోజుల నుండి భక్తులు వచ్చిపోతుండగా మహా శివరాత్రి దినాన మల్లన్నను దర్శించుకోవడం పుణ్యప్రదమని భావిస్తారు. మహా శివరాత్రి నుండి మూడు రోజుల పాటు ఇక్కడ నిర్వహించే జాతరకు రాష్ట్రం నలుమూలల నుండి తరలివచ్చే భక్తులతో పాటు పొరుగు ఉన్న మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్‌ల నుండి భక్తులు భారీగా తరలిరావడం సాంప్రదాయంగా కొనసాగుతోంది. మల్లన్న దర్శనార్థం వేలాదిగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ ఏర్పాట్లను ముమ్మరం చేసింది. మహా శివరాత్రిని పురస్కరించుకుని శనివారం ఉదయం వేలాల మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈఓ రమేశ్ తెలిపారు. సాయంత్రం మల్లికార్జున స్వామి ఆయలంలో భ్రమరాంభ మల్లికార్జునస్వామి కళ్యాణోత్సవం, గుట్టపై వెలిసిన గట్టు మల్లన్న సన్నిధిలో సామూహిక పట్నాలు, నిశీ పూజ, బిల్వ దళం సమర్పణ ఉంటుందని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం నుండి వేలాలలో గల మల్లికార్జునస్వామి ఆలయంలో సామూహిక పట్నాలు, మల్లికార్జున స్వామి దర్శన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

**జాతరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం**

వేలాల మల్లన్న జాతరకు మంచిర్యాల, గోదావరిఖని, మంథని ఆర్టీసీ డిపోలకు చెందిన బస్సులను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. గోదావరిఖని, మంచిర్యాల, చెన్నూర్, శ్రీరాంపూర్ మీదుగా ఆర్టీసీ బస్సులు నడిపిస్తున్నారు. జైపూర్, పెగడపల్లి, షెట్‌పల్లి మీదుగా ప్రత్యేక బస్సుల రాకపోకలు కొనసాగుతుండగా సొంత వాహనాలతో భక్తులు ఇందారం, టేకుమట్ల, షెట్‌పల్లి మీదుగా వేలాల మల్లన్న జాతరకు చేరుకోవచ్చు. అదేవిధంగా మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్‌లకు చెందిన వారు చెన్నూర్ మీదుగా ఆస్నాద్, శివ్వారం, పౌనూర్ నుండి వేలాల మల్లన్న సన్నిధికి చేరుకునే అవకాశం ఉంది. వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వేలాల గ్రామంతో పాటు పరిసర ప్రాంతంలో పోలీస్ బందోబస్తు భారీగా ఏర్పాటు చేశారు. వారం రోజుల ముందే వేలాల గ్రామాన్ని సందర్శించిన మంచిర్యాల డీసీపీ కేకన్ సుధీర్ రాంనాథ్ గట్టు మల్లన్న వెలిసిన గుట్ట ప్రాంతాన్ని పరిశీలించారు. జైపూర్ ఏసీపీ నరేందర్ పర్యవేక్షణలో శ్రీరాంపూర్ సీఐ రాజు, ఎస్సై రామకృష్ణతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన పోలీస్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, సబ్ ఇన్స్‌పెక్టర్లు జాతర బందోబస్తులో పాల్గొననున్నారు.

**మూడు రోజులు..మూడు గ్రామాలకు..**

మహా శివరాత్రి మొదలు మూడు రోజులు వేలాలతో పాటు పౌనూర్, గోపాల్‌పూర్, శివ్వారం గ్రామాల వారు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందే. ఈ నెల 18 నుండి 20 వరకు కొనసాగనున్న జాతర సందర్భంగా భారీగా తరలివచ్చే భక్తులతో శివ్వారం ప్రధాన రహదారిలో వేలాల వాహనాల రద్దీ ఉంటుంది. దీనికి తోడు వేలాల శివారు కిష్టాపూర్ సరిహద్దుల్లో వాహనాల పార్కింగ్‌కు సంబంధించిన టోల్‌గేట్ ఏర్పాటు చేస్తారు. పార్కింగ్ టెండర్ పొందిన వారు ఐదు నుండి పది మంది రోడ్డు మీద గస్తీ ఏర్పాటు చేసి వచ్చిన ప్రతి వాహనాన్ని ఆపి టోల్ వసూలు చేస్తుంటారు. స్థానికుడు, స్థానికేతరుడు అనేది పట్టించుకోకుండా వాహనదారులైన ప్రతి ఒక్కరి నుండి టోల్ వసూలకు ప్రయత్నిస్తుండడం పరిసర గ్రామాల వారికి ఇబ్బందిగా మారుతుంది. దీంతో పాటు రహదారి పొడవు పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ ఆంక్షలు పకడ్బందీగా అమలు చేస్తారు. జాతర సాగే మూడు రోజులు వేలాల మీదుగా ఎటు ప్రయాణించాల్సి వచ్చినా ఆటంకాలు అధిగమిస్తూ ప్రయాణించాల్సి వస్తోందని ఈ ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు. ప్రతి సంవత్సరం ఇదే సమస్య ఎదుర్కోవాల్సిన పరిస్థితుల దృష్ట్యా అధికారులు పరిష్కారమార్గం చూపించాలని సర్పంచ్ ఆవిడపు గణేష్ కోరుతున్నారు.



# ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పరీక్ష





**నవతెలంగాణ - హాజీపూర్**

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ముల్కల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్ష నిర్వహించారు. హాజీపూర్ ఎస్ఐ ఉదయకిరణ్, టీ ఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు గొల్ల రామన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. గొల్ల రామన్న మాట్లాడుతూ క్రమశిక్షణతో ప్రతిరోజు నిర్దిష్టమైన ప్రణాళికతో చదివి వంద శాతం ఉత్తీర్ణత కావాలని. పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు బంగారు భవిష్యత్ కలిగి ఉండాలనే లక్ష్యంతో ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్న ఈ అవకాశాన్ని పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరీక్ష అనేది విద్యార్థుల్లో సృజనాత్మకతను బయటకు తీయడం కోసం పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రశ్న పత్రాన్ని అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఎంఎల్సి చుక్క రామయ్య తయారు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి రాజశేఖర్, మండల కార్యదర్శి చెవుటు మల్లేష్, తేజస్విని, ఆశ్రిత పాల్గొన్నారు.

## అదుపుతప్పి పడి ఇద్దరు మృతి

**నవతెలంగాణ - జైనూర్**

అంగడిబజార్‌లో సామాన్లు కొనుగోలు చేసి తిరిగి ఇంటికి వెళ్తున్న సమయంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయి ఇద్దరు మృతి చెందినట్టు సిర్పూర్(యు) ఎస్ఐ రాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సిర్పూర్(యు) మండలంలోని కోహినూర్(బి) గ్రామానికి చెందిన ఆత్రం హన్మంత్‌రావు(55), మెస్రం బాజీరావు(35) గురువారం జైనూర్ మండల కేంద్రం నుండి తిరిగి ఇంటికి వెళ్తుండగా సోయంగూడ గ్రామ సమీపంలో పాఠశాల ముందు అదుపుతప్పి పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. వారిని జైనూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఇద్దరిని ఉట్నూర్ ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ హన్మంత్‌రావు మృతి చెందాడు. మెస్రం బాజీరావును మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. శుక్రవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. హన్మంత్‌రావుకు ఇద్దరు కుమారులు, బాజీరావు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

## క్రీడా మైదానం చుట్టూ మొక్కలు నాటించిన సర్పంచ్

**నవతెలంగాణ-జైపూర్**



షెట్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన క్రీడా మైదానం చుట్టూ మహిళా సంఘాల సభ్యులతో కలిసి సర్పంచ్ మేడి రవి చెట్లు నాటించారు. కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని క్రీడాకారుల సౌకర్యార్థం క్రీడా మైదానం చుట్టూ నీడనిచ్చే చెట్లు నాటించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రతిభారాణి, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసికోల్లాసం



**నవతెలంగాణ - రెబ్బెన**

ఆధ్యాత్మిక చింతనతోనే మానసికోల్లాసం కలుగుతుందని జెడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. గురువారం కైరిగూడ గ్రామంలో జగదాంబ దేవీ, సంత్ శ్రీరామారావు సేవాబాయి విగ్రహాలకు దీక్ష గురువు ప్రేమ్‌సింగ్ మహారాజ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి ఆవిష్కరించారు. అనంతరం జెడ్పీ చైర్‌పర్సన్‌ను కైరిగూడ గ్రామ మహిళలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుగ్లోత్ రవినాయక్, దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దరావత్ ప్రవీణ్‌నాయక్, ఆజ్మెర ఆత్మారాం నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆజ్మెర బలరాం నాయక్, మాజీ జెడ్పీటీసీ ఆజ్మెర బాబురావు, ఆహ్వాన కమిటీ సభ్యులు బానోత్ సుబ్బారావు, చవాన్ ఇందల్, జర్పుల గణపతి, వసంత్, దరావత్ రవీందర్, జర్పుల శివాజీ పాల్గొన్నారు.

## ఈజ్ గాం జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ



**నవతెలంగాణ - కాగజ్‌నగర్ రూరల్**

మండలంలోని ఈజ్‌గాం శివమల్లన్న స్వామి దేవాలయంలో శనివారం నిర్వహించనున్న శివరాత్రి జాతర ఏర్పాట్లను ఎస్పీ సురేష్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ఎస్పీకి జెడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, ఆలయ కమిటీ చైర్మన్ ఇందారపు రాజేశ్వరరావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి గర్రెపెల్లి వేణుగోపాల్ గుప్తాలు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి సన్మానించారు. అనంతరం జాతరకు వచ్చే భక్తులకు ఏర్పాటు చేసిన దర్శన సౌకర్యాలు, క్యూలైన్లను, దేవాలయంలో లోపల బయట పరిసర ప్రాంతాలు, పార్కింగ్ ప్రదేశాలు, తాత్కాలిక బస్టాండ్ ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం కలిగేలా చూడాలని, అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ నాగరాజు, ఈజ్ గాం ఎస్సై జగదీష్, సర్పంచి బొట్లకుంట మల్లేష్ పాల్గొన్నారు.

## దళితబంధు ఫ్లెక్సీ షాపు ప్రారంభించిన జెడ్పీ చైర్‌పర్సన్

**నవతెలంగాణ - జైనూర్**

దళితబంధు పథకం కింద మండల కేంద్రంలో నూతన ఫ్లెక్సీ షాపును శుక్రవారం జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళితులపై కేసీఆర్‌కు ఎంతో అభిమానముందని తెలిపారు. దళితులు ఆర్థికంగా ఎదిగి అభివృద్ధి చెందాలని దళితబంధు కింద రూ.10లక్షలు ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం నుండి అందిన నిధులు దళిత కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి షాపును ప్రారంభించారు.

## అసంపూర్తి అంబేద్కర్ భవనానికి రూ.3లక్షలు

**నవతెలంగాణ - రెబ్బెన**

మండలంలోని నారాయణపూర్ గ్రామంలో 20 ఏండ్ల నుండి అసంపూర్తిగా ఉన్న భవనానికి ఎమ్మెల్యే ఆత్రం సక్కు రూ.3లక్షల నిధులు మంజూరు చేశారని జెడ్పీటీసీ వేమర్ల సంతోష్ తెలిపారు. గ్రామస్తుల వినతి మేరకు నిధులు మంజూరు చేశారు. శుక్రవారం అసంపూర్తిగా ఉన్న భవనాన్ని వేమర్ల సంతోష్, పంచాయతీరాజ్ ఏఈ సువాస్ పరిశీలించారు. కార్యక్రమంలో నారాయణపూర్ సర్పంచ్ వేమర్ల అమృత, ఎంపీటీసీ దుర్గం రాము, ఉప సర్పంచ్ రవీందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్

శనివారం 18 ఫిబ్రవరి 2023

## భగత్ రవీందర్ సంస్మరణ సభ

**నవతెలంగాణ-బేల**



ఎంపీడీఓ భగత్ రవీందర్ 15న తెల్లవారు జామున గుండె పోటుతో మృతిచెందారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో కార్యాలయ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు సంస్మరణ సభను ఏర్పాటు చేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా మండల ప్రజాప్రతినిధులు, అధికారులు ఎంపీడీఓతో ఉన్న అనుబందాన్ని గుర్తు చేస్తూ భావాద్వేగానికి లోనయ్యారు. ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా కలిసి మెలసి సమయ పాలన పాటించేవారని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**నవతెలంగాణ-తలమడుగు**

మండలంలోని అర్లి(కె) గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం నాయకులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కాళ్ల రాజేష్, అధ్యక్షులుగా వినోద్, ప్రధాన కార్యదర్శిగా కత్రాజి స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సత్యనారాయణ, ప్రచార కార్యదర్శిగా మహావీర్, కోశాధికారిగా బుచ్చన్న తో పాటు నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వినోద్ మాట్లాడుతూ అర్లి(కె) గ్రామంలో బీసీల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని అందరి సహకారంతో సంఘాన్ని బలోపేతం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల నాయకులు మేకల రవికాంత్ యాదవ్, సాంబశివ, తలమడుగు గ్రామకమిటీ అధ్యక్షులు ఆసం రవీందర్, సంఘం నాయకులు ప్రభాకర్, రావతి లస్మన్న, జక్కుల రవీందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ పనులను పరిశీలించిన డీఎఫ్ఓ రాజశేఖర్

**నవతెలంగాణ-తలమడుగు**

మండలంలోని కుచులాపూర్ గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న అటవీ శాఖ భవన నిర్మాణా పనులను డీఎఫ్ఓ రాజశేఖర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ శాఖ అధికారులతో మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు నాణ్యతగా నిర్మించాలని, శాఖ అధికారులకు సూచించారు. రూ.27 లక్షలతో నిర్మిస్తున్న భవనానికి అన్ని వసతులు కలిగి ఉండాలని అన్నారు. గత నెల రోజుల క్రితం కుచులాపూర్ పల్సి(కె) గ్రామాలకు చెందిన రైతుల ఎద్దులను చిరుతపులి దాడిలో మరణించడంతో నష్టపరిహారం అందించాలని, రైతులు కోరగా ప్రభుత్వం నుంచి వచ్చిన వెంటనే నష్టపరిహారం అందించనున్నట్లు డీఎఫ్ఓ తెలిపారు. డీఎఫ్ఓను వెంట ఎఫ్ఆర్ఓ గులాబ్ సింగ్, రణవీర్, బీట్ అధికారులు అవినాష్, గ్రామస్తులు దేవరావు, వెంకన్న యాదవ్, జనార్ధన్, వామన్ గ్రామస్తులు ఉన్నారు.

## కేంద్రం పథకాలను పేదలకు చేరకుండా అడ్డుకుంటున్న కేసీఆర్

**నవతెలంగాణ-నిర్మల్**

కేంద్ర ప్రభుత్వం పథకాలు పేదలకు చేరకుండా కేసీఆర్ బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రజా ఘోష బీజేపీ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రప్రభుత్వం పథకలను రాష్ట్రంలో అమలు చేయకుండా, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ప్రజలను మాయ మాటలతో గురి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంల ఎంపీపీ భూక్యా కవిత గోవింద్, జెడ్పీటీసీ జాను బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, బీజేపీ రాష్ట్ర యువత రితిస్, అసెంబ్లీ కన్వీనర్ రాజశేఖర్, మాజీ ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు తులాల సదాశివ్, ప్రధాన కార్యదర్శి భూక్యా రాజు, సంతోష్, దారసింగ్ పాల్గొన్నారు.

## సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆవిర్భావ దినోత్సవ కరపత్రాలు విడుదల

**నవతెలంగాణ-నిర్మల్**

ఫిబ్రవరి 22న నిర్వహించే సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆవిర్భావ దినోత్సవ కరపత్రాలను శుక్రవారం జిల్లా కేంద్రంలోని భగతసింగ్ భవన్‌లో విడుదల చేశారు. ఈ సదర్భంగా సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కట్ల రాజన్న మాట్లాడారు. నిజమైన ప్రజాపంథా మార్గంలో పయనిద్దామని అన్నారు. వందేండ్ల కమ్యూనిస్టు విప్లవ ఉద్యమాన్ని పూర్తి చేసుకుందన్నారు. ఈ కాలంలో సమాజంలో వచ్చిన మార్పులను, శాస్త్రీయంగా పరిశీలించాలన్నారు. భారతీయ రాజకీయ రంగంలో 1947లో రాజకీయ స్వతంత్రం వచ్చిందని ఆర్థికపరాధినత కారణంగా అది ఇంకా సంపూర్ణం కాలేదని అన్నారు. ప్రజాపంథా వెలుగులో పనిచేస్తున్న నిజమైన విప్లవవాదులు సమ సమాజ నిర్మాణానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఆవిర్భావ దినోత్సవానికి అధిక సంఖ్యలో సభ్యులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో సాయన్న, కిషన్, ఆనంద్, వర్మ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## రాగి తీగను దొంగలించిన దుండగులు

**నవతెలంగాణ-జైనథ్**

మండలంలోని పిప్పర్‌వాడ గ్రామానికి చెందిన కుంట నాగిరెడ్డి చేనులోని ట్రాన్స్‌ఫార్మర్‌ని గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగులు, ట్రాన్స్‌ఫార్మర్‌ని పగలగొట్టి రాగి తీగను దొంగలించారు. యధావిధిగా నాగిరెడ్డి శుక్రవారం ఉదయం పంట చేనులోకి వెళ్లగా ట్రాన్స్‌ఫార్మర్ పగిలిపోయి కింద పడిపోయి ఉన్నట్టు రైతు పేర్కొన్నాడు. ఈ సమాచారాన్ని పోలీసులకు అందించి, ఫిర్యాదు చేశారు.

## జైనథ్ మండలంలో పర్యటించిన డీఎంఈ

**నవతెలంగాణ-జైనథ్**



మండలంలోని దీపాయిగూడలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం డీఎంఈ రమేష్‌రెడ్డి సందర్శించారు. శిబిరంలో కంటి పరీక్షలు కొనసాగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం జైనథ్ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయాన్ని డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌లతో కలిసి సందర్శించారు. ఆలయానికి వచ్చిన డీఎంఈని ఆలయ కమిటీ అధ్యక్షుడు పుండ్లు వెంకట్ రెడ్డి, జైనథ్ గ్రామ సర్పంచ్ దుమాల దేవన్నలు స్వాగతం పలికారు. ఆలయపూజరులు డీఎంఈని పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించి, స్వామివారి చిత్ర పటాన్ని అందించారు.

## డిగ్రీ పరీక్షలో 12 మంది విద్యార్థులు డిబార్

**నవతెలంగాణ-అదిలాబాద్ టౌన్**

ఉమ్మడి ఆదిలాబాద్‌లో కాకతీయ యూనివర్సిటీ పరిధిలో శుక్రవారం జరిగిన డిగ్రీ పరీక్షల్లో 12 మంది డిబార్ అయినట్టు కేయూ పరీక్షల విభాగం అదనపు అధికారి డాక్టర్ నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆరుగురు, నిర్మల్ చాణక్య డిగ్రీ కళాశాలలో ఇద్దరు, నిర్మల్ జేవీఆర్ డిగ్రీ కళాశాలలో ఇద్దరు, మంచిర్యాల కళాశాలలో ఒకరు, జన్నారం ఏఆర్ఎస్ కళాశాలలో ఒకరు చొప్పున డిబార్ అయ్యారు. ఎవరైనా కాపీయింగ్‌కి పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR ADILABAD**
**ARB.NO. 496 of 2022**
Between:
KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED.,
Nirmal -Branch ...Disputant
A N D
**Mr. Ashok Dandu & Others** ....Opponents
2. Mr. Raghavender Rao Peru mandla, S/O.Vasanth Rao, Aged About 38 Years, Occ: Typist,O/O. Zilla Praja Parishad Adilabad, R/O. H.No.1-151, Vill. Laxman chanda, Mdl.Laxmanchanda, Dist. Nirmal.
3. Mr. Vijay Kumar Sada, S/o. Rajanna, Aged About 52 Years, Occ:Offic Subordinate, O/o. M.P.P. Lokeshwaram Nirmal, R/o. H.No. 5-99, Vengapet, Nirmal.
Take notice that the above dispute is filed against you and others for recovery of amount. This notice was issued to you, but you have failed to receive the same,the above dispute is posted on 04-03-2023 at 11:00 A.M. For your appearance on that day you have to appear in person before the Deputy Registrar of Chits referred above. Other wise the case will be decided ex-parte.
**//By order of This Office//**
**sd/-DEPUTY REGISTRAR OFCHITS/ARBITRATOR ADILABAD**

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR ADILABAD**
**ARB.NO. 495 of 2022**
Between:
KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED.,
Nirmal -Branch ...Disputant
A N D
**Mr. Srinivas Kontham & Others** ....Opponents
1. Mr. Srinivas Kontham, S/O. Rajanna, Aged About: 42 Years, Occ: Private Employee, R/O. H.No: 3-1-39/7/5, Teachers Colony, Armoor, Nizamabad.
4. Mr. Sai Kumar Pandena, S/O. Kishan, Aged About 39 Years, Occ:Business,R/O.H.No.6-2-127, Chinthakunta wada, Nirmal.
Take notice that the above dispute is filed against you and others for recovery of amount. This notice was issued to you, but you have failed to receive the same,the above dispute is posted on 04-03-2023 at 11:00 A.M. For your appearance on that day you have to appear in person before the Deputy Registrar of Chits referred above. Other wise the case will be decided ex-parte.
**//By order of This Office//**
**sd/-DEPUTY REGISTRAR OFCHITS/ARBITRATOR ADILABAD**

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR ADILABAD**
**ARB.NO. 584 of 2021**
Between:
KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED.,
Mancherial -Branch ... Disputant
A N D
**Sri. Ande Veeraswamy & Others** ....Opponents
3. Sri. Raicheety Srinivas, S/o. Rajaiah, Age: 40 Yrs, Occu: EP-Operator, O/o. BPA – OC-II Extn, Bellampalli Area,R/o.Q.No:D-361, Madaram Township, Tandur, Manchiryal Dist.
Take notice that the above dispute is filed against you and others for recovery of amount. This notice was issued to you, but you have failed to receive the same,the above dispute is posted on 04-03-2023 at 11:00 A.M. For your appearance on that day you have to appear in person before the Deputy Registrar of Chits referred above. Other wise the case will be decided ex-parte.
**//By order of This Office//**
**sd/-DEPUTY REGISTRAR OFCHITS/ARBITRATOR ADILABAD**

# అటవీ నియమాలు-2022ను వెంటనే రద్దు చేయాలి

**నవతెలంగాణ-ఖానాపూర్**



కేంద్ర ప్రభుత్వము తెచ్చిన అటవీ నియమాలు-2022ను రద్దు చేయాలనీ ఏఐకేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నంది రామయ్య అన్నారు. శుక్రవారం స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోడు భూములకు పట్టాలు ఇవ్వలని డిమాండ్ చేశారు. ఈ నెల 20న హైదరాబాద్‌లో జరిగే ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాను జయప్రదం చేయలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసుల, ఇతర పేదలకు పట్టాలు ఇచ్చేంత వరకు పోడు పోరాటం ఆగదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్ నియమాలు-2022ను తెచ్చి గిరిజనులను అడవి నుండి వెళ్లగొట్టుటకు కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. ఈ కుట్రలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని అన్నారు. ఈ నియమాల వల్ల దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న పోడు హక్కులు లేకుండా పోతాయని అన్నారు. అలాగే పీసా చట్టం-2006 అటవీ హక్కుల చట్టం నిర్వీర్యం అవుతుందని అన్నారు. గిరిజనులను అడవుల నుండి వెళ్లగొట్టడం కోసమే మోడీ సర్కారు ఇలాంటి నియమాలు తీసుకువచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాగులో ఉన్న సాగుదారులను గుర్తించడానికి శాటిలైట్ మ్యాప్ వాడొద్దని ఫిజికల్‌గా సర్వే నిర్వహించాలని సాగుదారులు ప్రజా సంఘాలు ఎన్నిసార్లు డిమాండ్ చేసినా రాష్ట్ర సర్కార్ శాటిలైట్ మ్యాప్‌నే వాడిందని అన్నారు. దీనివల్ల సగానికి పైగా హక్కులు వచ్చే అవకాశం లేదని హక్కులకు దూరం చేయడానికి శాటిలైట్ మ్యాప్ వాడిందనేది అర్థమవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు పోడు సాగుదారులకు హక్కుపత్రాలు ఇస్తామంటూనే మరొకవైపు హక్కుపత్రాలు రాకుండా చేసే కుట్రలు చేస్తుందన్నారు. అదేవిధంగా అటవీ నియమాలు-2022ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, కేసీఆర్ ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి పంపించి, తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా ఏ ఒక్క దరఖాస్తును తిరస్కరించకుండా అటవీ భూములను సాగు చేసే గిరిజనులకు ఇతర పేదలందరికీ హక్కుపత్రాలు ఇవ్వాలని అన్నారు. ఏ ఒక్కరికి అన్యాయం జరిగిన ఊరుకునేది లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని, అధిక సంఖ్యలో పోడు సాగుదారులు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐకేఎస్ జిల్లా మండల నాయకులు కుంచపు ఎల్లన్న, కురుమ రాజన్న, గోనె లచ్చన్న, పూసం లక్ష్మణ్, భగవంతురావు బీఎల్ వర్మ, భూక్య రవి, మున్వర్, దసండ్ల సుదర్శన్ పాల్గొన్నారు.

# హీరాసుక మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలి

**నవతెలంగాణ-ఉట్నూర్**



గోండి ధర్మగురు హీరాసుక చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎక్స్‌రోడ్‌లోని ఆదివాసీ పర్ధాన్ సమాజ్ భవనంలో గోండి ధర్మగురు హీరాసుక్క జయంతి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హజరయ్యారు. హిరా సుక్క చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధర్మగురు హీరాసుక ఆశయాల సాధనకు కృషి చేయాలని అన్నారు. గోండుల సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఆదివాసీ తెగల ప్రజల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంస్కృతి, సాంప్రదాయాలతో పాటు విద్య, వైద్యం, ఉపాధి, రవాణా, వ్యవసాయ రంగాలలో అభివృద్ధి సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేసి చర్యలు చేపడతామని వివరించారు. ఆదివాసీ, గిరిజన ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్య సేవలు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలోని తండాలు, గూడాలలో రక్త హీనత నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏజెన్సీలోని ప్రతి గ్రామానికి త్రిఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆదివాసీ, గిరిజన రైతులకు ఉపాధి, వ్యవసాయంలో ఆర్థిక అభివృద్ధి సాధించేలా సీఎం గిరి వికాసం పథకం కింద బోర్ బావి, విద్యుత్ మోటార్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. మారుమూల ఏజెన్సీ గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పేదరికం, వెనుకబాటుతనాన్ని నిర్మూలించి, సంస్కృతి, సాంప్రదాయాలను కొనసాగించేలా కృషి చేస్తానని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మెన్ రాథోడ్ జనార్ధన్ మాట్లాడుతూ గోండి ధర్మ వ్యవస్థాపకులుగా హీరా సుక ఆదివాసీ, గిరిజన సమాజా నిర్మాణానికి కృషి చేశారని అన్నారు. హీరా సుక జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేలా ప్రభుత్వానికి నివేదిస్తానని తెలిపారు. అనంతరం ఆదివాసుల సమస్యలపై పర్ధాన్ సంఘం సభ్యులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిమ గిరిజన సలహా మండలి అధ్యక్షులు కనక లక్కేరావు, ఉమ్మడి జిల్లా రాయి సెంటర్ సార్‌మేడి దుర్గు పటేల్, తహసీల్దార్ భోజన్న, జెడ్పీటీసీ చారులత రాథోడ్, ఎంపీపీ జైవంత్ రావు, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్, ఆదివాసీ పర్ధాన్ సేవా సంఘం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# ముగిసిన పోలీస్ అభ్యర్థుల ఈవెంట్స్

**నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్**



ఆదిలాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో మూడు రోజుల పాటుగా పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై ప్రిలిమినరీ పరీక్షల్లో ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులకు రెండో విడత శారీరక దేహదారుఢ్య పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. అభ్యర్థులు మూడు రోజులలో 2,696 అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 2,350 అభ్యర్థులు హాజరయ్యారు. 346 అభ్యర్థులు గైర్హాజరయ్యారు. హాజరైన అభ్యర్థులలో 876 అభ్యర్థులు అన్ని పరీక్షలలో ఉత్తీర్ణత పొంది తుది రాత పరీక్షకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా పోలీసు అధికారులు, పీఈటీలు, సాంకేతిక నిపుణులు సహకారంతోనే ప్రశాంతంగా దేహదారఢ్య పరీక్షలు పూర్తి చేశామని తెలిపారు. చివరి రోజు ఎక్కువగా అభ్యర్థులు ఉన్నందున ఉదయం 3 గంటల నుండి పోలీసు అధికారులు అందరూ అభ్యర్థులకు అనుగుణంగా తమ కార్యచరణను, విధులను సకాలంలో నిర్వర్తించి పరీక్షలను పూర్తి చేశారు. మైదానంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన అభ్యర్థులకు తుది పరీక్ష రాసి ఉద్యోగాన్ని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎస్ శ్రీనివాసరావు, బి.రాములు నాయక్, సి.సమయ్ జాన్ రావు, ఆర్.వెంకటేశ్వర్లు, డీఎస్పీలు సిహెచ్ నాగేందర్, వి.ఉమేందర్, పోతారం శ్రీనివాస్, ఉమామహేశ్వరరావు, పోలీస్ కార్యాలయం ఏఓ యూనిస్ అలీ, సూపరింటెండెంట్‌లు జోసెఫిన్, గంగాధర్ ఉన్నారు.

# భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలి

**నవతెలంగాణ-తాంసి**



పిప్పల్‌కోటి రిజర్వాయర్లలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం పూర్తి స్థాయిలో అందించి, న్యాయం చేయాలని ఏఐసీసీ సభ్యురాలు గండ్రత్ సుజాత అన్నారు. శుక్రవారం భీంపూర్ మండలంలోని పీప్పల్‌కోటి రైతులు పిప్పల్ కోటి రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులు పరిహారం కోసం చేస్తున్న ధర్నాకు సంఘీభావం తెలిపారు. ధర్నాలో పాల్గొని, మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు సాగునీరు అందిస్తామని గొప్పగా చెప్పుకొనే కేసీఆర్ రైతుల భూములు తక్కువ ధరకు తీసుకొని ఆన్యాయం చేస్తున్నారని అన్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం ఏకరాకు ఎనిమిది లక్షలకు కొనుగోలు చేస్తామని అగ్రిమెంట్ పత్రాలలో సంతకాలు తీసుకొని ఇప్పటి వరకు డబ్బులు జమ చేయలేదని అన్నారు. ఇప్పుడు తగ్గించి ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమే అన్నారు. రైతులకు ఇప్పుడు ఉన్న భూమి విలువ ప్రకారం ఏకరాకు ఇరవై లక్షలు చొప్పున రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ తరపున రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, నారాయణ, రైతులు ఉన్నారు.

# విద్యుత్ తీగ తెగిపడి ఇల్లు దగ్ధం

**నవతెలంగాణ-సారంగాపూర్**



మండలంలోని రాంసింగ్ తండాలో విద్యుత్ తీగ తెగిపడి ఇల్లు దగ్ధం అయినట్లు రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ఎస్‌కే ముంతాజ్ తెలిపారు ఆర్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి చవాన్ ఇనేష్ ఇంట్టిపై విద్యుత్ తీగలు తెగిపడి ఇంటికి నిప్పంటుకుంది. ఈ ఘటనలో చవాన్ ఇనేశ్ ఇంటిలోని 5 క్వింటాళ్ల పత్తితో పాటు గృహోపకరణలు, వస్తువులు నిత్యావసర సరుకులు కాలిపోయాయి. శుక్రవారం సమాచారం అందుకున్న, రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి రూ.1లక్ష 50 వేలు ఆస్థి నష్టం వాటిల్లిందని తెలిపారు.

**అధైర్యపడద్దు :ఎంపీపీ మహిపాల్ రెడ్డి**

బాధిత కుటుంబాన్ని పరామర్శించి, సంఘటనకు గల కారణాలను అడిగితెలుసుకున్నారు. మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి దృష్టకి తీసుకువెళ్లి నష్ట పరిహారం అందేలా కృషి చేస్తానని మీరు అధైర్య పడద్దని బాధితకుటంబాన్ని ఓదార్చారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ దత్తురాం నాయక్, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ బద్రి నారాయణ ఉన్నారు.

## నర్సరీపై శ్రద్ధ చూపాలి

**నవతెలంగాణ-సారంగాపూర్**

మండలంలోని లింగాపూర్ గ్రామంలోని నర్సరీని శుక్రవారం ఎంపీపీ మహిపాల్ రెడ్డి పరిశీలించారు. వర్షాకాలం నాటికి నర్సరీలోని మొక్కలు అందుబాటులోకి వచ్చే విధంగా మొక్కలపై శ్రద్ధ చూపాలని గ్రామ సర్పంచ్ అనూబాయి, పంచాయతీ కార్యదర్శి శ్రీజకు సూచించారు. అనంతరం పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## రైతులకు ప్రభుత్వం పెద్దపీట

**నవతెలంగాణ-ముధోల్**

తెలంగాణ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో స్థానిక గోదాంలో శనగ కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. క్వింటాల్ శనిగకు రూ.5,335 ధర ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, శనిగలను విక్రయించాలని సూచించారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ తీగల వెంకటేష్ గౌడ్, మండల రైతుబంధు అధ్యక్షులు రాంరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాలిద్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు లావణ్య రవీందర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ గౌడ్, బాబు, పోతన్న యాదవ్, రోల్ల రమేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**నవతెలంగాణ-దిలావర్‌పూర్**

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, ఎస్సై పాకాల గీత తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తేలు రాములు(44) వ్యక్తి గత కొన్ని సంవత్సరా నుండి మద్యానికి బానిసై గత ఏడాది తన కూతురి వివాహానికి అప్పుచేసి వివాహం చేశాడు. అప్పులు పెరిగిపోయి మద్యానికి బానిసై, మానసికంగా కుంగిపోయి. వ్యవసాయ భూమిలో వేపచెట్టుకు లుంగితో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి బార్య తేలు సులోచోన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## కంటి వెలుగును పరిశీలించిన డీఎంఈ

**నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్**

ఆదిలాబాద్ పట్టణంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని డీఎంఈ రమేష్ రెడ్డి పరిశీలించారు. శాంతినగర్‌లోని కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి, నిర్వాహణ తీరును అడిగి తెలుసుకున్నారు. కంటి పరీక్షలు చేయించుకునేందుకు వచ్చే వారి వివరాలు, కంటి అద్దాలు, మందుల స్టాక్ అందుబాటులో ఉన్నాయ లేదా అని డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ లు సాధన, శ్రీకాంత్, జిల్లా మలేరియ అధికారి శ్రీధర్ ఉన్నారు.

## మత్స్యకారుల సంఘ సభ్యత్వానికి పరీక్షలు



**నవతెలంగాణ-దిలావర్‌పూర్**

మత్స్యకారుల సంఘంలో సభ్యత్వం కోసం నూతనంగా దరఖాస్తు చేసుకున్న నర్సాపూర్(జి) గ్రామంలోని మత్స్యకారులకు శుక్రవారం పరీక్షలు నిర్వహించారు. మత్స్యశాఖ అధికారి నరసింహ మాట్లాడుతూ ఇందుకోసం నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని సభ్యుడిగా తీసుకుంటారని అన్నారు. చేపలు పట్టుకోవడానికి వల విసరడంతో పాటు చేపలు జారి పోకుండా వల లాగాలని అన్నారు. రిజర్వాయర్, చెరువులలో ఈత కొట్టడం రావాలన్నారు. ప్రభుత్వం రాయితీతో ఇచ్చే ముడిసరుకుతో వల తయారు చేయడం రావాలన్నారు. ఇందులో నెగ్గకపోతే అనర్హులుగా ప్రకటిస్తారు. చెరువులు, రిజర్వాయర్లలో తెప్పలు సరిగ్గా నడపడం రావాలని అన్నారు. సరిగ్గా నడిపిస్తేనే అర్హులు అవుతారని అన్నారు. కమిటీ ఆమోదంవస్తేనే అర్హులుగా గుర్తించి సభ్యత్వం ఇస్తారని అన్నారు. కోపరేటివ్ సంబంధిత అధికారి జగదీష్, గయాసొద్దిన్, సుమలత, గ్రామ మత్స్యకార సభ్యులు పాల్గొన్నారు.

## ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం ఎస్సీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

**నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్**

2022-23 సంవత్సరానికి గాను జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలో ఐదో తరగతి నుండి పదో తరగతి వరకు చదువుతున్న ఎస్సీ విద్యార్థులు ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని డీఎస్సీడీఓ సునిత కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసిన పత్రాలను సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయునితో ధృవీకరణ చేయించి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఈనెల 25వ తేదీలోపు అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలో చదువుతున్న ఎస్సీ విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు.

## మల్లన్న గుట్టలో శివరాత్రి ఉత్సవాలు

**నవతెలంగాణ-నిర్మల్**

జిల్లా కేంద్రం దివ్యానగర్‌లోని హరిహర క్షేత్రం మల్లన్న గుట్టలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా ఉత్సవాలు శనివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ శాశ్వత ధర్మకర్తలు అల్లోల వినోదమ్మ, మురళీధర్ రెడ్డిలు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 5.30 గంటలకు గణపతి అభిషేకం 6.30కు పరమశివుని అభిషేకం. 9:30కు సామూహిక అభిషేక కార్యక్రమం. సాయంత్రం 5:30 నుండి శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమం రాత్రి 8 గంటల 30 నిమిషాల వరకు జరుగుతుందని పేర్కొన్నారు. తదుపరి రాత్రి 9:30 నుండి గర్భగుడిలోకి వెళ్లి స్వామివారికి అభిషేకం చేసేటటువంటి అవకాశాన్ని భక్తులకు కల్పించడం జరుగుతోందని, ఈ కార్యక్రమం 11 గంటల 30 నిమిషాల వరకు జరుగుతుందని తెలియజేశారు. తదుపరి లింగోద్భవం అనంతరం హారతి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు గురు స్వామి మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా క్రాంతివీర్ లహుజీసాల్వే వర్ధంతి

**నవతెలంగాణ-అదిలాబాద్ అర్బన్**

జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం సమీపంలో క్రాంతి వీర్ లహుజీ సాల్వే 142వ వర్ధంతిని శుక్రవారం లహుజీ సాల్వే వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాసుదేవ్ మాట్లాడుతూ లహుజీసాల్వే భారతదేశాన్ని బ్రిటిష్ వారి చెర నుంచి విముక్తి చేయడానికి స్వాతంత్ర్యం అనే క్రాంతి రగిలించారని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహ పరాక్రమవంతుడు లహుజీ సాల్వే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లహుజి సాల్వే సంఘం జిల్లా అధ్యక్షుడు మధుకర్, స్వేరోస్ రాష్ట్ర కార్యదర్శి పెంటపర్తి ఊశన్న, మాతంగ్ శక్తి సేన జిల్లా అధ్యక్షులు సాంబశివరావు, సూర్యకాంత్, బామ్ సెఫ్ జిల్లా అధ్యక్షులు గణేష్ మెకానే, అన్నాబాహు సాతే కోశాధికారి మాధవ్ జీవాలే, మూక్తసాల్వే సొసైటీ చైర్మెన్ రాజ్ కుమార్ గోష్ఠే, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బాలాజీ కాంబ్లే, పెర్క రాజేశ్వర్, మాతంగ్ టైగర్ సేనా దత్తు పాల్గొన్నారు.